విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
99492 22450
ప్రభాత సూర్య
www.suryaa.news

ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
11-1-2026
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 01
సంచిక: 132

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



2లో

## మాజీ ఐపిఎస్ భార్యకు టోకరా

**రూ.2.58 కోట్లు కొల్లగొట్టిన సైబర్ మోసగాళ్లు**

**ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు**

**హైదరాబాద్,ప్రభాత సూర్య:** పెట్టుబడుల పేరుతో మాజీ ఐపీఎస్ అధికారి

## రెండు సంవత్సరాలుగా పట్టణాలను సంక్షోభం నెట్టిన కాంగ్రెస్

**మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడం ఖాయం**

**నిజామాబాద్, ఖమ్మం జిల్లా నేతలతో కేటీఆర్ సన్నాహక సమావేశం**



**హైదరాబాద్,ప్రభాత సూర్య:** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పట్టణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడం ఖాయమని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు.రెండు సంవత్సరాలుగా పట్టణాలను సంక్షోభం నెట్టిన కాంగ్రెస్ ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతుందన్నారు. రానున్న పురపాలక ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి గట్టిగా బుద్ధి చెబుతారని.. పట్టణ ప్రాంతాల ప్రజలు కూడా కాంగ్రెస్ పార్టీ పైన తీవ్రమైన ఆగ్రహంతో ఉన్నారని కేటీఆర్ అన్నారు. మున్సిపల్ ఎన్నికలకు పార్టీని సన్నద్ధం చేసే కార్యక్రమంలో భాగంగా



2లో

## అదుపులోకి వచ్చిన బ్లో ఔట్

**పూర్తిగా ఆగిపోయిన మంటలు**

**స్వదేశీ పరిజ్ఞానంతోనే అదుపుచేసిన ఓ.ఎన్‌జిసి**

**ఊపిరి పీల్చుకున్న చుట్టుపక్క గ్రామాల ప్రజలు**

**కోనసీమ,ప్రభాత సూర్య:** డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇరుసుమండ వద్ద బ్లోఔట్ మంటలు అదుపులోకి వచ్చాయి.

## తెలంగాణలోని ప్రాజెక్టులకు ఆర్థిక సాయం చేయండి

- ట్రిపుల్ ఆర్ ప్రాజెక్టును సత్వరం చేపట్టేలా చూడండి
- హైదరాబాద్‌లో ఐఐఎ ఏర్పాటుకు సహకరించండి
- మూసీ రివర్ ఫ్రంట్‌కు ఆర్థిక చేయూతను ఇవ్వండి
- ప్రీ బడ్జెట్ సమావేశంలో కేంద్రానికి భట్టి వినతి




**న్యూఢిల్లీ,ప్రభాత సూర్య:** తెలంగాణలోని ప్రధాన ప్రాజెక్టులకు ఆర్థిక సాయం చేయాలని.. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కోరారు. శనివారం న్యూఢిల్లీలోని అశోకా హోటల్లో ప్రి బ్జడెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో



## వైద్యులు సామాజిక బాధ్యత మరవ వద్దు

**సాంకేతిక పరిజ్ఞానాన్ని అప్‌గ్రేడ్ చేసుకోవాలి**

**ఫెలోస్ ఇండియా కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి**

**హైదరాబాద్,ప్రభాత సూర్య: :** ప్రజలు, సమాజంపై వైద్యులు తమ బాధ్యతను ఎప్పటికీ మరచిపోవద్దని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వైద్యులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అప్‌గ్రేడ్ చేసుకోవాలని.. అయితే, ప్రజల నాడి పట్టుకోవడం

2లో

## జగన్‌కు నాగరికత తెలిస్తే నదుల గురించి మాట్లాడరు

**నదీ తీరాల్లోనే నాగరికత వెల్లి విరిసింది**

**సింధూ నాగరికత గురించి జగన్ చదివితే మంచిది**

**గొడవలు పడితే నష్టపోయేది తెలుగువారే**

**మీడియాతో ముఖ్యమంత్రి చంద్రబాబు**

**అమరావతి,ప్రభాత సూర్య:** నీటి విషయంలో గొడవలు పడితే నష్టపోయేది తెలుగు ప్రజలేనని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు.

# మహిళా అధికారిపై తప్పుడు వార్తలు

**వారి కుటుంబాలు ఎంతగా బాధపడతాయో తెలియదా**

**కొడుకు చనిపోవడంతోనే నేను సగం చచ్చిపోయా**

**మీడియా కథనాలపై మంత్రి కోమటిరెడ్డి అసహనం**

**కొందరు మంత్రులపై ఇటీవల వస్తున్న ఆరోపణల్ని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. కుటుంబాలను ఇబ్బందిపెట్టేలా రాతలు రాయొద్దని హితవు పలికారు. మహిళా ఐఏఎస్‌పైనా దుష్ప్రచారం చేయడం దురదృష్టకరమని కోమటిరెడ్డి వ్యాఖ్యానించారు. మంత్రి హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడారు. మహిళా అధికారులపై పలు మీడియా సంస్థల్లో తప్పుడు కథనాలు ప్రసారం కావడంపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పందించారు.**



హైదరాబాద్,జనవరి 10(ఆర్ఎన్ఎ):శనివారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. మహిళా అధికారులపై చెప్పలేని భాషలో కొన్ని ఛానల్స్, సోషల్ మీడియాలో వార్తలు రాయడాన్ని మంత్రి తీవ్రంగా ఖండించారు. మహిళా అధికారులను బదిలీ చేసే అధికారం సీఎంకే ఉంటుందని.. జిల్లా మంత్రులకు చెప్పి ముఖ్యమంత్రి బదిలీ చేయరని స్పష్టం చేశారు. ఎంతో కష్టపడితే ఐఏఎస్, ఐపీఎస్ అవుతారని.. అలాంటి వారిపై అభాండాలు వేయొద్దని హితవుపలికారు. మహిళా అధికారులను మానసికంగా ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. రాజకీయాల్లో విమర్శలు, ప్రశంసలు సహజమని.. వాటిని తాము తట్టుకుంటామని.. కానీ ఐఏఎస్ అధికారుల ఫ్యామిలీ ఎలా తట్టుకుంటుందని మంత్రి కోమటి రెడ్డి ప్రశ్నించారు. 'మా మీద వేస్తే మేము, మా కుటుంబసభ్యులు, బంధువులు బాధపడతారు. రాసినవారు మేము చేసినట్లు చూశారా?..

- మిగతా 2వ పేజీలో



## సోమ్‌నాథ్ చేరుకున్న ప్రధాని మోడీ

**సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్' సెలబ్రేషన్స్‌లో ప్రాల్గొననున్న మోడీ**

**అహ్మదాబాద్, ప్రభాత సూర్య:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గుజరాత్‌లో మూడు రోజుల పర్యటనలో భాగంగా రాజ్‌కోట్‌లోని

2లో




## సంక్రాంతి రద్దీకి మరిన్ని రైళ్లు

**హైదరాబాద్-విజయవాడ మధ్య మరో 10 స్పెషల్ ట్రైన్స్**

## మియాపూర్‌లో హైడ్రా భారీ ఆపరేషన్

**రూ.3వేల కోట్లకుపైగా విలువ చేసే ప్రభుత్వ భూమి స్వాధీనం**

**హైదరాబాద్,ప్రభాత సూర్య:** రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియాపూర్‌లో హైడ్రా భారీ ఆపరేషన్ నిర్వహించింది. రూ.3వేల కోట్లకుపైగా విలువ చేసే ప్రభుత్వ భూమిని అక్రమార్కుల చెర నుంచి విడిపించింది. మక్తా మహబూబ్ పేటలోని




2లో



## వరుసగా రెండోరోజూ పెరిగిన రద్దీ

**హైదరాబాద- విజయవాడ మధ్య వాహనాలు బారులు**

**ప్రత్యామ్నాయ రూట్లలో వెల్లాలని పోలీసుల సూచన**

## సంక్రాంతి అంటే కోడిపందాలదే జోరు

**జోరుగా ఏర్పాట్లు చేస్తున్న పందెం రాయుళ్లు**

**అడ్డుకుఇన తీరుతామంటున్న పోలీసులు**

2లో





## వైద్యులు సామాజిక బాధ్యత మరవ వద్దు

మరిచిపోవద్దని సీఎం సూచించారు. హైదరాబాద్ హెచ్ఐసీసీలో ఇంటర్నేషనల్ కార్డియాలజీ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫెలోస్ ఇండియా కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గుండె జబ్బులను నివారించే మిషన్‌లో అందరూ భాగస్వాములు కావాలన్నారు. ప్రజారోగ్య సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వ పాలసీలు మెరుగుపరచడానికి వైద్యులతో కలిసి పనిచేసేందుకు సిద్ధమని.. సూచనలు ఇవ్వాలని సీఎం పేర్కొన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు.. వైద్యులు స్వచ్ఛందంగా సీపీఆర్ నేర్పిస్తే చాలా మంది ప్రాణాలు కాపాడగలరని సీఎం అభిప్రాయపడ్డారు. తాను వైద్యుడిని కాకపోయినప్పటికీ.. సామాజిక రుగ్మతలకు చికిత్స చేసే డాక్టర్‌నని సీఎం వ్యాఖ్యానించారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ప్రభుత్వం, వైద్యులు కలిసి పనిచేద్దామని సీఎం అన్నారు. నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ కోసం అందరూ కృషి చేయాలని కోరారు. లైఫ్ సైన్సెస్, ఫార్మా, హెల్త్ కేర్ అనుబంధ రంగాల్లో ఆవిష్కరణల కేంద్రంగా హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ఆరోగ్య సంరక్షణలో ప్రపంచంలోనే అత్యుత్తమంగా తెలంగాణ ఉండాలని సీఎం ఆకాంక్షించారు.

## సోమ్‌నాథ్ చేరుకున్న ప్రధాని మోడీ

హీరసర్ విమానాశ్రయానికి శనివారంనాడు చేరుకున్నారు. రాష్ట్ర మంత్రి కుంవర్జీ బావలియా, రాజ్‌కోట్ మేయర్ తదితరులు ప్రధాని సాదర స్వాగతం పలికారు. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో సోమనాథ్‌కు ప్రధాని బయలుదేరారు. ప్రధాని తన పర్యటనలో ప్రఖ్యాత సోమనాథ్ ఆలయాన్ని దర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గోనున్నారు. అనంతరం 'సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్' సెలబ్రేషన్స్‌లో పాల్గొంటారు.సోమనాథ్ ఆలయంపై 1026లో గజనీ మహ్మద్ దాడి చేసి విధ్వంసం చేశాడు. పలువురు విదేశీ పాలకులు కూడా ఆలయంపై దాడి చేసి దోచుకున్నారు. అప్పట్నించి ఆలయ పునరుద్ధరణ పనులతో సోమనాథ్ ఆలయం తన వైభవాన్ని చాటుకుంటూనే ఉంది. అయితే మొదటిసారి జరిగిన దురాగతానికి వెయ్యేళ్లు పూర్తి అవుతున్న సందర్భాన్ని పురస్కరించి సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ పేరుతో ఏడాదంతా వివిధ కార్యక్రమాలను తలపెట్టారు. ఈనెల 8 నుంచి 11 వరకూ వివిధ ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దేశవ్యాప్తంగా వేలాది మంది సాధువులు ఈ ఉత్సవాల్లో పాల్గొని ఆలయ ఆవరణలో జరిగే 72 గంటల ఓంకార (క్షప) ఉచ్చరణ కార్యక్రమంలో పాల్గోనున్నారు. సాయంత్రం ఉత్సవాల్లో భాగంగా డ్రోన్ షో, మంత్ర పఠనం ప్రత్యేక ఆకర్షణలు కానున్నారు.సర్దార్ పటేల్ సారథ్యంలో 1951లో ఆలయ పునర్మిర్మాణం జరిగి భక్తుల సందర్శన కోసం తలుపులు తెరుచుకున్నారు. 2026లో 75వ వసంతానికి చేరుకోవడంతో సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. 'భారతీయ నాగరికత అజేయ సంకల్పం, బలానికి గొప్ప నిదర్శనం సోమనాథ్ ఆలయం పునర్నిర్మాణం. మన ఆధ్యాత్మిక సంప్రదాయానికి శక్తివంతమైన చిహ్నం.

## సంక్రాంతి రద్దీకి మరిన్ని రైళ్లు

హైదరాబాద్,జనవరి : ఈ ఏడాది సంక్రాంతి రద్దీ దృష్ట్యా సౌత్ సెంట్రల్ రైల్వే మరిన్ని ప్రత్యేక రైళ్లు నడపనుంది. హైదరాబాద్-విజయవాడ మధ్య మరో 10 సంక్రాంతి స్పెషల్ ట్రైన్స్ వివరాలను దక్షిణ మధ్య రైల్వే కొంచెంసేపటి క్రితం ప్రకటించింది. ఛైర్ కార్, జనరల్ బోగీలతో నడిచే ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసినట్లు తెలిపింది. ఛైర్ కార్ బోగీల్లో ముందస్తు రిజర్వేషన్ చేసుకునే సదుపాయం కల్పించారు. రిజర్వేషన్ చేసుకోని వారి కోసం రైలులో సగానికి పైగా జనరల్ బోగీల ఏర్పాటు చేయడం విశేషం. పండగకు ముందు, తర్వాతి రోజుల్లో ఈ ప్రత్యేక రైళ్లు వివిధ మార్గాల్లో రాకపోకలు సాగిస్తాయి.ఈనెల 11, 12, 13, 18, 19 తేదీల్లో ఉదయం 6.10 గంటలకు హైదరాబాద్ నుంచి విజయవాడకు సంక్రాంతి ప్రత్యేక రైళ్లు ఈనెల 10, 11, 12, 17, 19 తేదీల్లో మధ్యాహ్నం 2.40 గంటలకు విజయవాడ నుంచి సంక్రాంతి పండుగ వేళ ఇప్పటికే నడుస్తున్న 150కిపైగా అదనపు ట్రైన్స్‌కు ఇవి అదనం. అయితే, ఇవాళ ప్రకటించిన ప్రత్యేక రైళ్లు.. కేవలం విజయవాడ వరకు మాత్రమే నడుపుతున్నారు. ఇప్పటికే నడుస్తున్న సంక్రాంతి స్పెషల్ ట్రైన్స్ మాత్రం నర్సాపురం, కాకినాడ, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, మచిలీపట్నం, నాందేడ్ వరకూ నడుస్తున్నాయి.ప్రత్యేక రైళ్ల నిర్వహణ విషయంలోనూ దక్షిణ మధ్య రైల్వే శాఖ జాగ్రత్తలు తీసుకుంది. చాలా ట్రైన్స్‌ను చర్లపల్లి నుంచి బయల్దేరేలా షెడ్యూల్ చేసింది. దీంతో పునర్నిర్మాణంలో ఉన్న సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌పై భారం పడకుండా జాగ్రత్త పడింది. ఒక్క చర్లపల్లి రైల్వేస్టేషన్ నుంచే కాకుండా కొన్ని రైళ్లు బేగంపేట్, హైటెక్ సిటీ, లింగంపల్లి నుంచీ ఎక్కేలా ఇదిలా ఉంటే, సంక్రాంతి పండుగను ఆనందంగా తమ సొంత ఊర్లలో జరుపుకునేందుకు నగరవాసులు భారీ సంఖ్యలో పల్లెలకు క్యూకడుతున్నారు.

## మాజీ ఐపిఎస్ భార్యకు టోకరా

భార్యకు సైబర్ నేరగాళ్లు వలవేసి, దాదాపు రూ.2.58 కోట్లు కొల్లగొట్టారు.స్టాక్‌మార్కెట్ ట్రేడింగ్‌లో చిట్కాలు చెబుతామంటూ తొలుత వాట్సప్ సందేశం పంపించారు. ఆమెకు అవగాహన లేకపోకవడంతో.. తన భర్త నెంబరును ఆ వాట్సప్ గ్రూప్‌లో యాడ్ చేయించారు. స్టాక్స్‌లో 500శాతం లాభాలు వస్తాయని, ఇది సెబీ సర్టిఫైడ్ వెబ్‌సైట్ అని నమ్మించారు. వాట్సప్‌లో నకిలీ సెబీ సర్టిఫికెట్లు పంపించారు. దీంతో సైబర్ నేరగాళ్ల ప్రకటనలు నమ్మి డిసెంబర్ 24 నుంచి ఈ నెల 5వరకు మాజీ ఐపీఎస్ భార్య లావాదేవీలు నిర్వహించారు. మొత్తం 19 లావాదేవీల్లో రూ.2.58 కోట్లు పెట్టుబడి పెట్టించారు. ఇన్వెస్ట్‌మెంట్ ఆపడంతో మళ్లీ పెట్టుబడి పెట్టాలని ఒత్తిడి చేశారు. పెట్టుబడి పెట్టకుంటే ఇప్పటి వరకు పెట్టిన డబ్బు పోతుందని ఆమెను బెదిరించారు. దీంతో మోసపోయానని గ్రహించిన బాధితురాలు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## అదుపులోకి వచ్చిన బ్లో ఔట్

దీంతో అధికారులు, ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఓఎన్జీసీ విపత్తు నిర్వహణా బృందం శకలాలను పూర్తిగా తొలగించిందని.. పూర్తి దేశీయ పరిజ్ఞానంతోనే ఓఎన్జీసీ సిబ్బంది మంటలార్పిందని తెలిపారు. అతి తక్కువ సమయంలోనే ప్రమాదాన్ని నియంత్రించి, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించామని తెలిపారు. కష్ట సమయంలో సమర్థవంతంగా పనిచేసిన అధికారుల కృషి అభినందనీయమని కొనియాడారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపడతామని తెలిపారు. ఈనెల 5న ఓఎన్జీసీ యాజమాన్యంలోని మోరి-5 బావిలో గ్యాస్ లీక్ కారణంగా పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. దాదాపు 20 మీటర్ల ఎత్తున భారీ అగ్నికీలలు ఎగిసిపడటంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. మంటల నేపథ్యంలో ఇరుసుమండ, లక్కవరం, గుబ్బలపాలెం గ్రామాలకు చెందిన సుమారు 500- 600 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా పరిస్థితిని సమీక్షించారు. జిల్లా అధికారులు, ఓఎన్జీసీని సమన్వయం చేసి మంటలను అదుపు చేయాలని ఆదేశించారు. ఈ మేరకు మంటలను అధికారులు అదుపులోకి తెచ్చారు. నీటి గొడుగు, కూలెంట్ ద్రవాలు, డెబ్రిస్ తొలగింపు వంటి చర్యలతో మంటల తీవ్రత తగ్గించారు. చివరకు ఈరోజు (జనవరి 10) ఉదయానికి మంటలు పూర్తిగా తగ్గుముఖం పట్టాయి. బ్లోఔట్ పూర్తిగా అదుపులోకి వచ్చింది. బ్లోఔట్ అదుపులోకి రావటంతో ఓఎన్జీసీ నిపుణులు సంబరాలు చేసుకున్నారు. బ్లోఔట్ ప్రాంతంలో స్వీట్స్ తినిపించుకుని సంతోషం వ్యక్తం చేశారు. అలాగే బ్లోఔట్ అదుపులోకి రావటంతో ఇరుసుమండ, లక్కవరం, గుబ్బలపాలెం గ్రామ ప్రజలంతా ఊపిరి పీల్చుకున్నారు. ఇకపై ఓఎన్జీసీ కార్యకలాపాలు పూర్తిగా నిలిపివేయాలని స్థానిక గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ఓఎన్జీసీ విపత్తు నిర్వహణా బృందం, ఢిల్లీ, ముంబై నుంచి వచ్చిన నిపుణులు, స్థానిక అగ్నిమాపక దళాలు కలిసి మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు ఎంతో కృషి చేశారు. నీటి గొడుగు, కూలెంట్ ద్రవాలు, డెబ్రిస్ తొలగింపు వంటి చర్యలతో మంటల తీవ్రత తగ్గించారు. చివరకు శనివారం ఉదయానికి మంటలు పూర్తిగా తగ్గుముఖం పట్టాయి. బ్లోఔట్ పూర్తిగా అదుపులోకి వచ్చింది.

## జగన్‌కు నాగరికత తెలిస్తే నదుల గురించి మాట్లాడరు

రెండు తెలుగురాష్ట్రాలు బాగుండేలా చూడటం తప్పెలా అవుతుందని ప్రశ్నించారు. మిగులు జలాలను సద్వినియోగం చేసుకుంటే రాష్ట్రాలు సుభిక్షంగా ఉంటాయన్నారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో సీఎం మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. రాయలసీమకు నీరందించామనటానికి పట్టిసీమ ప్రత్యక్ష ఉదాహరణ అని గుర్తుచేశారు. ఆ ప్రాజెక్టు ఫలితంగానే ఉద్యానరంగం అభివృద్ధి చెందిందన్నారు. పూర్తిచేయకుండా 2020లోనే నిలిపివేసిన రాయలసీమ లిఫ్ట్‌తో స్వార్థరాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. కేవలం మట్టిపనులు చేసి రూ.900కోట్లు బిల్లులు చేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రయోజనాలే తమకు ముఖ్యమని, నీటి విషయంలో రాజీపడేది లేదని మరోసారి స్పష్టం చేశారు. జగన్‌కు నాగరికత తెలిస్తే నదుల గురించి దుష్ప్రచారం చేయరని చంద్రబాబు అన్నారు. సింధు నాగరకత ఎలా వచ్చిందో అతను తెలుసుకుంటే మంచిదని హితవు పలికారు. దేశ రాజధాని దిల్లీ సహా ప్రధాన నగరాలు ఎక్కువగా నదీ తీరాల వెంబడి ఉండబట్టే అభివృద్ధి చెందాయని తెలిపారు. నదులు ఎక్కడ పుడతాయో, నాగరికత ఎక్కడ మొదలైందో జగన్ కి తెలియదని ముఖ్యమంత్రి ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. జగన్ కు కనీసం సింధూ నాగరికత గురించి కూడా అవగాహన లేదని మండిపడ్డారు. నదీగర్భానికి, నదీ పరివాహక ప్రాంతానికి తేడా తెలియకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహించారు. దేశ రాజధాని ఢిల్లీ సహా ప్రధాన నగరాలు నదీతీరాల వెంబడి ఉన్నందునే అభివృద్ధి చెందాయని అన్నారు. అంతేకాదు లండన్ సహా ప్రపంచంలోని ప్రముఖ నగరాలు నదీ పరివాహక ప్రాంతంలోనే ఉన్నట్లు చెప్పుకొచ్చారు. ప్రజలు బుద్ధి చెప్పినా.. రాజధానిపై ఇప్పటికీ విషం చిమ్ముతూనే ఉన్నారని జగన్ పై నిప్పులు చెరిగారు చంద్రబాబు. లండన్ సహా ప్రపంచంలోని ప్రముఖ నగరాలూ నదీతీర ప్రాంతాల్లోనే ఉన్నాయని వివరించారు. నదీ గర్భానికి.. నదీ పరివాహక ప్రాంతానికి తేడా తెలియకుండా వైకాపా నేతలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ప్రజలు బుద్ధి చెప్పినా రాజధానిపై విషం చిమ్మటం మానట్లేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. వచ్చే రెండేళ్లలో రాష్ట్రంలో నీటి కొరత లేకుండా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. నీటిని సద్వినియోగ చేసుకుంటున్నాం .

## మహిళా అధికారిపై తప్పుడు వార్తలు


దేవుడు అంటే నాకు నమ్మకం.. నేను తెలిసి ఏ తప్పు చేయను. నా కొడుకు చనిపోయినప్పుడే నేను సగం చనిపోయా. ఇంకా మానసికంగా ఇబ్బంది పెట్టొద్దు. నన్ను అవమానించి ఏం సాధిస్తారు?. నేను తప్పు చేస్తే దేవుడు శిక్షిస్తాడు' అని అన్నారు. ప్రభుత్వాన్ని అప్రదిష్ట పాలు చేయాలనే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. తప్పుడు వార్తల మీద విచారణ జరిపించాలని మంత్రి కోమటిరెడ్డి కోరారు. సినిమా టికెట్ల రేట్ల పెంపుపై మంత్రి కొమటిరెడ్డి స్పందిస్తూ.. సినిమా ఇండస్ట్రీ గురించి పట్టించుకోవడం మానేసినట్లు తెలిపారు. సినిమా టికెట్ల ధరల పెంపుపై తన దగ్గరకు రావొద్దని చెప్పానని.. దీంతో ఎవరూ తనను కలవడానికి రావడం లేదని చెప్పారు. పుష్ప సినిమా సందర్భంగా ఓ మహిళ చనిపోవడం బాధాకరమన్నారు. అప్పటి నుంచే టికెట్ల రేట్ల పెంపు కోసం తన దగ్గరకు రావొద్దని చెప్పానని ఆయన అన్నారు. నిన్నటి సినిమాకు టికెట్ల ధరల పెంపు, రేపటి సినిమాకూ టికెట్ రేట్లు పెంచిన విషయం తనకు తెలీదని చెప్పారు. టికెట్ల రేట్ల పెంపుపై తాను సంతకం చేయలేదని స్పష్టం చేశారు. ఆ విషయంలో ఏం జరుగుతుందో తెలీదని మంత్రి కోమటిరెడ్డి వెల్లడించారు.సంక్రాంతికి సొంతూళ్లకు వెళ్లే వాహనాలతో రోడ్లపై రద్దీ పెరుగుతోందని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. బాటిల్ నెక్ ప్లేస్ ఉన్న వద్ద జామ్ ఎక్కువ అవుతోందన్నారు. ఈసారి 12 లక్షల వాహనాలు వెళతాయని అంచనా వేసినట్లు తెలిపారు. ఈరోజు నుంచి ట్రాఫిక్ జామ్ ఉంటుందని.. రద్దీ ఎక్కువ ఉన్నప్పుడు టోల్ ఛార్జ్ లేకుండా గేట్ ఎత్తేయాలని చెప్పామని అన్నారు. ప్రత్యామ్నాయ రూట్స్‌లో ప్రయాణికులు వెళ్లాలని సూచించడం జరిగిందన్నారు. ప్రతీ 20 కిలోమీటర్లకు ఒక అంబులెన్స్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎమ్జర్గ÷న్సీ కోసం ఒక టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేశామన్నారు. ప్రమాదం జరిగితే అవసరమైతే హెలికాప్టర్‌లో హాస్పిటల్‌కు తరలిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.

## సంక్రాంతి అంటే కోడిపందాలదే జోరు

### జోరుగా ఏర్పాట్లు చేస్తున్న పందెం రాయుళ్లు

### అడ్డుకుఇన తీరుతామంటున్న పోలీసులు

అమలాపురం: సంక్రాంతి అనగానే కోనసీమలో సందడి మామూలుగా ఉండదు. కోడిపందాలకు పెట్టింది పేరు. ఎన్ని ఆంక్షలు ఉన్నా ఏటా ఇవి సాగుతూనే ఉంటాయి. పందేలు నిర్వహిస్తే ఉక్కుపాదంతో అణచివేస్తామంటూ షరా మామూలుగానే హెచ్చరికలు చేస్తున్నారు. అయితే పోలీసుల ఆదేశాలను నిర్వాహకులు బేఖాతరు చేస్తున్నారు. పందేలతో పాటు గుండాటల నిర్వహణకు భారీ స్థాయిలో వేలం పాటలు నిర్వహిస్తున్నారు. బరుల వద్ద లక్షల్లో గుండాటలు నిర్వహించుకునేందుకు వేలం పాటలు జరుగుతున్నాయి. వీటితో పాటు అనధికారికంగా మద్యం షాపులు కూడా నిర్వహించేలా నిర్వాహకులతో మద్యం వ్యాపారులు ఒప్పందాలు కూడా కుదుర్చుకుంటున్నట్టు సమాచారం. కోడిపందేల నియంత్రణ కోసం అధికారులతో కమిటీలు నిర్వహించి.. జీవ హింస లేకుండా చర్యలు తీసుకోవాలన్న ఉన్నతాధికారుల ఆదేశాలు కోనసీమ జిల్లాలో ఈసారి కూడా బేఖాతరు చేయనున్నా రు. మొత్తం మీద సంక్రాంతి సంబరాలకు పందేలు, గుండాటలకు ఏర్పాట్లు చేసేస్తున్నారు. సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ ముసుగులో సంక్రాంతి పర్వదినాల సమయంలో మూడు రోజుల పాటు జూద క్రీడల నిర్వహణకు సర్వం సిద్ధమవు తోంది.



## వరుసగా రెండోరోజూ పెరిగిన రద్దీ

సంక్రాంతి పండగకు సొంతూళ్లకు వెళ్లేవారితో హైదరాబాద్-విజయవాడ హైవేపై వాహనాల రద్దీ పెరిగింది. వరుసగా రెండో రోజు శనివారం ఉదయం హైవేపై దారి పొడవునా వాహనాలు బారులు తీరాయి. చౌటుప్పల్, పంతంగి టోల్ ఎ÷-లాజా వద్ద వాహనాల రద్దీ పెరిగింది. మరోవైపు వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని పోలీసులు సూచిస్తున్నారు. భువనగిరి, రామన్నపేట మీదుగా చిట్యాలకు చేరుకోవాలని.. గుంటూరు, ఒంగోలు వైపు వెళ్లేవారు సాగర్ హైవే మీదుగా వెళ్లాలని సూచించారు. సంక్రాంతి సెలవులు ప్రారంభం కావడంతో ఎంజీబీఎస్, జేబీఎస్‌లో రద్దీ పెరిగింది. దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్, ఉప్పల్, తార్నాక కూడళ్లు సందడిగా మారాయి.

## తెలంగాణలోని ప్రాజెక్టులకు ఆర్థిక సాయం చేయండి

పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి.. ఈ మేరకు కేంద్రమంత్రికి విజ్ఞప్తి చేశారు. బడ్జెట్ ముందస్తు సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడిన ఆయనతెరాష్ట్రాలతో బడ్జెట్ ముందస్తు సంప్రదింపులు జరుపుతున్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఒక దేశం కేంద్ర-రాష్ట్రాల సమన్వయం ద్వారానే పురోగమిస్తుంది. కేంద్ర బ్జడెట్ తయారీలో రాష్ట్రాలను భాగస్వామ్యం చేయడం ముఖ్యమైన చొరవ. ఇది సహకార సమాఖ్య స్ఫూర్తిని బలోపేతం చేస్తుంది. అభివృద్ధి చెందిన భారతదేశం లక్ష్యాన్ని సాధించడంలో సహాయపడుతుందని నమ్ముతున్నానని భట్టి అన్నారు. 2047 నాటికి దేశాన్ని 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే భారత ప్రభుత్వ లక్ష్యాన్ని అభినందిస్తున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం దేశ జీడీపీలో తెలంగాణ వాటా 5.1 శాతం. మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మేము తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌ను ఆవిష్కరించాము. దీని ద్వారా తెలంగాణను ప్రస్తుతం ఉన్న 200 బిలియన్ డాలర్ల నుండి 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలని ప్రయత్నిస్తున్నాం. తద్వారా దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. మౌలిక సదుపాయాల కల్పన కోసం తెలంగాణలో పెట్టుబడి రేటును ప్రస్తుత 37 శాతం నుంచి 50 శాతానికి పెంచాల్సి ఉంది. రాష్ట్రాల ద్రవ్య లోటు పరిమితిని ఏడాదికి కనీసం 4 శాతానికి పెంచాలి.రాష్ట్రాలకు ఇస్తున్న 50 ఏళ్ల వడ్డీ లేని రుణాలను గ్రాంట్లుగా మార్చాలని, ఆ సహాయాన్ని రెట్టింపు చేయాలని కోరుతున్నాము. విద్య, ఆరోగ్య రంగాల కోసం సేకరించే వనరులను ఎఫ్‌బిఆర్‌ఎం పరిమితుల నుంచి మినహాయించాలి. తెలంగాణలో ప్రస్తుతం 1000కి పైగా కులాల వారీగా రెసిడెన్షియల్ పాఠశాలలు ఉన్నాయి. మా ప్రభుత్వం 119 నియోజకవర్గాల్లో ఆధునిక వసతులతో కూడిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేస్తోంది. ఇక్కడ అన్ని వర్గాల పిల్లలు కలిసి చదువుకుంటారు. అనేక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు, మెడికల్ కాలేజీలను కూడా ఏర్పాటు చేస్తున్నాము. కేంద్రం తన మొత్తం వ్యయంలో 20 శాతం కంటే ఎక్కువ రాష్ట్ర, ఉమ్మడి జాబితా అంశాలపై ఖర్చు చేస్తోంది. ఇందులో 25 శాతం తగ్గించి, ఆ రూ.2.21 లక్షల కోట్లను నేరుగా రాష్ట్రాలకు బదిలీ చేయాలని సూచిస్తున్నాము. ప్రస్తుతం సెస్‌లు, సర్‌ఛార్జీల వాటా కేంద్ర పన్ను రాబడిలో 20 శాతానికి చేరింది. దీని వల్ల 15వ ఆర్థిక సంఘం 41 శాతం పన్ను బదిలీని సిఫార్సు చేసినప్పటికీ.. రాష్ట్రాలకు కేవలం 30 శాతం మాత్రమే అందుతోంది. దాదాపు రూ1,55,000 కోట్ల సర్ ఛార్జీలను మౌలిక సదుపాయాల నిధికి మళ్లించాలి.

## రెండు సంవత్సరాలుగా పట్టణాలను సంక్షోభం నెట్టిన కాంగ్రెస్

శనివారం హైదరాబాద్‌లో నిజామాబాద్, ఖమ్మం జిల్లా నేతలతో కేటీఆర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. నిజామాబాద్, ఖమ్మం ఉమ్మడి జిల్లాల నేతల సమావేశంలో పార్టీ నేతలకు పురపాలక ఎన్నికలకు సంబంధించిన వివిధ అంశాల పైన కేటీఆర్ దిశా నిర్దేశర చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రెండు సంవత్సరాలుగా ఒక్క రూపాయి కూడా ఏ పట్టణానికి చెల్లించని ఏకైక ప్రభుత్వంగా చరిత్రలో కాంగ్రెస్ ప్రభుత్వం నిలిచిపోతుందన్నారు. కాంగ్రెస్ రెండు సంవత్సరాల పాలనలో పట్టణాల్లో పరిపాలన పూర్తిగా పడకేసిందని పారిశుద్ధ్య నుంచి మొదలుకొని ప్రతి అంశంలో పట్టణ ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గత ప్రభుత్వం కేటాయించిన అభివృద్ధి కార్యక్రమాలకు మరోసారి శిలాఫలకాలు వేయడం తప్పించి?ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పని ఒకటి లేదని కేటీఆర్ అన్నారు. గత ప్రభుత్వం ప్రారంభించిన అనేక మౌలిక వసతుల ప్రాజెక్టులు, రోడ్లు, కమ్యూనిటీ హాల్, మోడల్ మార్కెట్ల వంటి ప్రతి ఒక్క కార్యక్రమానికి నిధులు ఆపివేయడంతో అన్ని కార్యక్రమాలు అర్ధాంతరంగా ఆగిపోయాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను వ్యవసాయనం గాని సంక్షోభంలోకి నెడుతూ.. మరోవైపు పట్టణాలను పడుకోబెట్టి ఏ ముఖం పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడుగుతుందన్నారు. 0

# పోలీస్ పికెట్లు ఏర్పాటు చేయాలి

## జిల్లా ఎస్పీ ఆకాంక్ష యాదవ్ కి వినతి



**భువనగిరి, జనవరి 10( ప్రభాత సూర్య ):** జిల్లాలో మున్సిపల్, జడ్పిటిసి, ఎంపిటిసి ఎలక్షన్ల ఉన్నందున పోలీస్ పికెట్ల ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ ఆకాంక్ష యాదవ్ ను కోరడం జరిగింది. ఎస్సీ ఎస్టీ బీసీ సంఘం నాయకులు రాచకొండ కమిషనరేట్ యాదాద్రి జిల్లాకు ఎస్పీ హెూదా వచ్చిన సందర్భంగా జిల్లా ఎస్పీ కి సన్మానించడం సన్మానించిన బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, సామాజికవేత్త బట్టు రామచంద్రయ్య , బీసీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుండెబోయిన సురేష్, బీసీ యువజన సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎడ్ల మహాలింగం. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భువనగిరి జిల్లాలో మున్సిపల్, జడ్పిటిసి, ఎంపిటిసి ఎలక్షన్లు జరగనున్నాయి. ఈ ఎలక్షన్లు శాంతియుతంగా, న్యాయంగా జరిగేలా చేయడానికి మీ పోలీస్ శక్తి అవసరం. కాబట్టి, మున్సిపల్ కేంద్రంలో గ్రామాలలో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేసి శాంతియుతంగా ప్రజాస్వామ్యంగా ఎలక్షన్లు జరపాలని కోరడం జరిగింది. పోలీస్ పికెట్ల ఏర్పాటు: భువనగిరి జిల్లా పరిధిలోని మున్సిపల్, జడ్పిటిసి, ఎంపిటిసి ఎలక్షన్ సంబంధిత ప్రాంతాలలో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేయాలి. ఇవి 24 గంటల పాటు పనిచేసేలా చూడాలి. ప్రజల భయాందోళన నివారణకై గ్రామాలలో ప్రజలు భయం లేకుండా, సజావుగా ఎలక్షన్లలో పాల్గొనేలా ప్యాట్రోలింగ్ పెంచి అన్ని చర్యలు తీసుకోవాలి.

**కుల, రాజకీయ ఆధిపత్య నియంత్రణ:**

- గ్రామాలు, మున్సిపల్ ప్రాంతాలలో కుల, రాజకీయ ఆధిపత్యాలు ఎక్కువగా ఉన్నందున, వాటిని నియంత్రించి ఆధిపత్య రాజకీయాలకు గట్టి అడ్డుకట్ట వేయాలి.
- స్వేచ్ఛా ఓటు హక్కు: ప్రజలు తమ స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా అన్ని అవరోధాలను తొలగించి, పూర్తి రక్షణ కల్పించాలి.
- ప్రజాసేవపై ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరు ఎలక్షన్ లో పాల్గొనే విధంగా ధైర్యంని కల్పించాలి నామినేషన్ వెయ్యకుండా కిడ్నాప్లు చేస్తామని బెదిరింపులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**మందు, డబ్బు పంపిణీ నివారణ:**

ఎలక్షన్ల సమయంలో ఓట్ల కోసం మందు, డబ్బు పంచే చర్యలకు గట్టి అడ్డుకట్ట వేయాలి. సమాచారం తెలిసిన వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.ఎస్సీ, ఎస్టీ, బీసీ అగ్రవర్ణ పేదలపై దాడులు జరగకుండ అడ్డుకోవాలి. జిల్లా ఎస్పీ ని కోరడం జరిగింది. ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, సామాజికవేత్త బట్టు రామచంద్రయ్య, బీసీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుండబోయిన సురేష్, బీసీ యువజన సంఘం ఉమ్మడిజిల్లా కన్వీనర్ ఎడ్ల మహాలింగం, అనిల్, తదితరులు పాల్గొన్నారు.



# రజక ఫెడరేషన్ వద్దు....

### రజక కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరిన గోపి రజక

తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి .. 1000 కోట్ల బడ్జెట్ కేటాయించి చైర్మన్ను నియమించండి

**దౌల్తాబాద్, జనవరి 10( ప్రభాత సూర్య ):** ప్రజా సంక్షమ ప్రభుత్వంలో రజకుల సంక్షమం కోసం 2016 డిసెంబర్ 26న అసెంబ్లీలో మాట్లాడిన ఏనుముల రేవంత్ రెడ్డి రజక ఫెడరేషన్ను రద్దు చేసి రజక కార్పోరేషన్ ఏర్పాటు చేసి 1000 కోట్లు బడ్జెట్ కేటాయించి చైర్మన్ను నియమించాలని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక ప్రభుత్వాన్ని కోరారు. వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండలం గోక పసల్వాద్ అధ్యక్షులు అమృతప్ప అధ్యక్షతన శనివారం ఏర్పాటు చేసిన సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక హాజరయ్యారు. జిల్లా ఉపాధ్యక్షులు దౌల్తాబాద్ వెంకటయ్య మాట్లాడుతూ రజకుల సంక్షమాన్ని కోరుకునే ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటు చేసి బడుగు జీవుల అభివృద్ధికి బాటలు వేసి కొత్త శకానికి నాంది పలకాలని కోరారు. విద్యా,ఉద్యోగ,ఉపాధి, డబుల్ బెడ్రూం, హెల్త్ కార్డులు, తెల్ల రేషన్ కార్డులు, వృత్తిదారులకు పింఛన్లు , జీవిత భీమా సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్, హరి నారాయణ,నర్సిములు , బీమప్ప, శ్యామప్ప , పెద్ద అనంతయ్య, చిన్న అనంతయ్య,బీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ హైవే రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలి

### సంగారెడ్డి నుండి పటాన్చెరు వరకు ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజులి




**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 10:** సంగారెడ్డి నుండి పటాన్చెరు వరకునిర్మాణం లో ఉన్న నేషనల్ హైవే రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నేడు సంగారెడ్డి సుందరయ్య భవన్ లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ సంగారెడ్డి నుండి పటాన్చెరు వరకు నేషనల్ హైవే రోడ్డు పనులు పెండింగ్లో ఉండడం వలన ప్రజలు తీవ్రమైన ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గంటల తరబడి సమయం వృధా అవుతుందని అన్నారు.ఈ సమస్యను పరిష్కారం చేయడంలో నేషనల్ హైవే అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. తక్షణమే నిర్లక్ష్యం గా ఉన్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కంది,ఇస్నాపూర్ ముత్తంగి, పటాన్చెరు భారీగా ట్రాఫిక్ స్తంభించిపోతుందని అన్నారు. ట్రాఫిక్ సమస్య పైన పోలీసు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం. నర్సింలు, నాయకుడు అశోక్ తదితరులు పాల్గొన్నారు.



### చింతల్ చెరువు గ్రామంలో అట్టహాసంగా ప్రారంభమైన క్రికెట్ క్రీడలు..




**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి10:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం చింతల్ చెరువు గ్రామంలో శనివారం క్రికెట్ క్రీడలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా నిర్వాహకులు అంబటి అర్జున్ ఆధ్వర్యంలో క్రికెట్ ఆటలపోటీలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి.ఈ సందర్భంగా నిర్వాహకులు బి ఆర్ ఎస్ సంగారెడ్డి జిల్లా కార్మిక విభాగం ఉపాధ్యక్షుడు అంబటి అర్జున్ మాట్లాడుతూ ప్రతి ఏటా సంక్రాంతి పండుగ సందర్భంగా క్రికెట్ క్రీడలు నిర్వహించడం జరుగుతుందన్నారు.అదేవిధంగా ఈ సంవత్సరం ఈ రోజు క్రీడలు అట్ట హసంగా ప్రారంభించినట్లు నాయకుడు అంబటి అర్జున్ తెలిపారు. క్రీడల తో మానసిక ఉల్లాసం, అదేవిధంగా శరీర ధారుడ్యానికి దోహద పడతాయని ఆయన అన్నారు.విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా ఒక భాగమని ఆయన తెలిపారు.ఈకార్యక్రమంలో సర్పంచి మమత శివ,వార్డు సభ్యులు మధు విష్ణు చారి,సమీర్,బాబు,మాజీ సర్పంచి అంబటి సుధాకర్,రాజేందర్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైపర్ కళాశాలలో ఘనంగా సంప్రదాయ దినోత్సవం..



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి10:** మెదక్ జిల్లా నర్సాపూర్ పట్టణ సమీపంలోని వైపర్ కళాశాలలో శనివారం సంప్రదాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.సంప్రదాయ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ దుస్తువులో వచ్చి పలు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. హిందూ సంప్రదాయం ఉట్టిపడేలా సంప్రదాయ బద్ధంగా కళాశాలలో వివిధ రంగాల్లో వారి వారి ప్రతిభను చూపారు.కొంతమంది విద్యార్థులు ముగ్గులు వేయగా మరికొంతమంది విద్యార్థులు బతుకమ్మ ఆటలు ఆడారు. బోనాలు ఎత్తుకొని ఉత్సాహంగా ఆడుతూ పాడుతూ సంప్రదాయ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు.సంప్రదాయ దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన ముగ్గులలో ఉత్తమ ముగ్గును ఎంపిక చేసి వారికి ప్రత్యేక



బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల హెచ్ వో డి కే.వనిత మాట్లాడుతూ ప్రపంచంలోనే మన సాంస్కృతిక సాంప్రదాయాలు ఎంతో గొప్పవని అన్నారు.కావున వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని ఆమె తెలిపారు.






# చౌటుప్పల్ లో రాచకొండ టీ పాయింట్ ప్రారంభించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మ లింగస్వామి



**సంస్థాన్ నారాయణపురం, జనవరి 10(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంనికి చెందిన వలిగొండ కిరణ్ చౌటుప్పల్ తంగడపల్లి రోడ్డులో రాచకొండ టీ పాయింట్ ప్రారంభించిన నారాయణపురంశీ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మ లింగస్వామి అనంతరం రాచకొండ టీ పాయింట్ ప్రోప్రేటర్ వలిగొండ కిరణ్ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మ లింగస్వామిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈనాడు రిపోర్టర్ కొండ శీను గౌడ్, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, గునిగంటి రాజు గౌడ్, వీరమల్ల కార్తీక్ గౌడ్, ధరణి సాయిలు, మారగోని శంకర్ గౌడ్, ఎండి అర్షద్, ఈసం శివకుమార్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.





# హైదర్ నగర్ టాటా మ్యాజిక్ ఆటో యూనియన్ నూతన అధ్యక్షుడిగా గండ్రాతి పుల్లయ్య పటేల్ నియామకం

**కూకట్ పల్లి, జనవరి 10 (ప్రభాత సూర్య) :** శేర్లింగంపల్లి నియోజకవర్గం, హైదర్ నగర్ డివిజన్ పరిధిలోగల మంజీరా వాటర్ కార్యాలయం వద్ద హైదర్ నగర్ టాటా మ్యాజిక్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. హైదర్ నగర్ టాటా మ్యాజిక్ ఆటో యూనియన్ నూతన అధ్యక్షుడుగా గండ్రాతి పుల్లయ్య పటేల్, ఉపాధ్యక్షుడిగా వెంకటేష్ యాదవ్, కార్యదర్శిగా కుల్ల సోమయ్య పటేల్, కోశాధికారిగా గుద్దేటి వెంకన్నపటేల్, జాయింట్ సెక్రటరీగా ప్రశాంత్ రెడ్డి, గుద్దేటి అశోక్, జనరల్ సెక్రెటరీగా తూడి జానయ్య, యాదవ్, రమేష్, సలహాదారులుగా బి నరేష్ వై ప్రభాకర్ రెడ్డి, ఆర్గనైజర్లుగా బోయిని మహిపాల్, ఉపేందర్ లు నియమకమయ్యారు. అనంతరం హైదర్ నగర్ టాటా మ్యాజిక్ యూనియన్ నూతన అధ్యక్షుడు గండ్రాతి పుల్లయ్య మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ అధ్యక్షుడి పదవి బాధ్యతలు అప్పగించినందుకు మీ నమ్మకం వమ్ము చేయకుండా ఆటో యూనియన్ సభ్యులందరినీ ఏకతాటిపై తీసుకువచ్చి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. అధ్యక్షుడిగా ఎన్నుకున్న ఆటో యూనియన్ సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి పై కేటీఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు వెంటనే క్షమాపణ చెప్పాలి

### కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన శేర్లింగంపల్లి యూత్ కాంగ్రెస్ నాయకులు



**కూకట్ పల్లి, జనవరి 10 (ప్రభాత సూర్య) :** శేరిలింగంపల్లి యూత్ కాంగ్రెస్ నాయకులు కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి పై కేటీఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా. వ్యాఖ్యలను ఖండించి, క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇలాంటివి కొనసాగితే రాష్ట్రవ్యాప్త ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాకీర్ షరీఫ్, డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు డి.నిఖిల్, నరేష్ నాయక్, మధు, ఇంతియాజ్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్స్ సామ్యూల్, రాకేష్, తరుణ్, నరేష్, తౌసిఫ్, తదితరులు పాల్గొన్నారు.



## కాసాల- దౌల్తాబాద్ రహదారికి ఇరువైపులా ఉన్న ముళ్ళ పొదల తొలగింపు

### సర్పంచ్ కొటముల వెంకటేష్



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 10:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం కాసాల నుండి దౌల్తాబాద్ వెళ్లే రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్ళ పొదలను శనివారం కాసాల గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో జెసిబి సహాయంతో తీసివేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటేశం మాట్లాడుతూ కాసాల నుండి దౌల్తాబాద్ కు వచ్చే రహదారి కి ఇరువైపుల ముళ్ళపొదలు ఉండడంతో వాహనదారులకు ఇబ్బందికరంగా మారి ఈ రహదారిలో వచ్చి పోయేవారికి చాలామందికి ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయారు. అందుకనే కాసాల గ్రామపంచాయతీ పాలకవర్గం స్పందించి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వెంకటేశం అన్నారు. అలాగే రోడ్డుకు ఇరువైపులా 100 మీటర్లకు ఒకటి చొప్పున స్ట్రీట్ లైట్లు అమరుస్తామని ఆయన అన్నారు. పంచాయతీ పాలకవర్గం సభ్యుల సమన్వయంతో ప్రజల సహకారంతో గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గం సభ్యులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు సంక్షమ బోర్డు ఏర్పాటు చేయాలి

### తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు పన్నాల గోపాల్ రెడ్డి

**ఖమ్మం (సూర్యప్రతినిధి):** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ కార్యాలయం ముందు దీక్షలు చేపట్టారు. ఈ దీక్షలను తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు పన్నాల గోపాల్ రెడ్డి సందర్శించి మద్దతు తెలియజేయడం జరిగింది. తెలంగాణ జన సమితి ఉద్యమకారుల ఉద్యమానికి సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని గత ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు చాలా అన్యాయం చేసిందని అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో పెట్టిన అంశాలను పరిగణలోకి తీసుకొని వారికి మద్దతు ఇచ్చి గెలిపించడం జరిగింది కానీ గత ప్రభుత్వ లాగే ఈ ప్రభుత్వం కూడా ఉద్యమకారుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుంది తన మేనిఫెస్టోలో చూపిన విధంగా ఉద్యమకారులను గుర్తించి గుర్తింపు కార్డు ఇవ్వాలని ఉద్యమకారుల సంక్షమ బోర్డు ఏర్పాటు చేసి ప్రతి ఉద్యమకారానికి 250 గజాల ఇంటి స్థలాన్ని కేటాయించాలని ఉద్యమకారులకు వైద్యంలో ఖర్చులు లేకుండా హెల్త్ కార్డులు ఇవ్వాలని నెలవారి పింఛన్లు ఇవ్వాలని వివిధ స్కీం లలో సబ్సిడీ మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నెరవేర్చుకుంటే త్వరలో ఉద్యమ కార్యాచరణ చేపట్టి తెలంగాణ ఉద్యమ స్థాయిలో ఉద్యమకారులు ఉద్యమిస్తారని అన్నారు. దానికి సంపూర్ణ మద్దతు తెలంగాణ జన సమితి పార్టీ మద్దతు తెలిపి ఉద్యమంలో భాగస్వాములను అవుతామని అన్నారు.







## బీవీఆర్ఐటీ ఇంజనీరింగ్ కళాశాలలో ఆవిర్భవ్-2కె16 వేడుకలు



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 10:** శనివారం బివి రాజు సాంకేతిక విద్యా సంస్థ (బి.వి.ఆర్.ఐ.టి ) నందు రెట్రో అనగా గతాన్ని గుర్తు చేసుకుంటూ అనే ఇతివృత్తంతో సాంప్రదాయ దినోత్సవం ఆవిర్భవ్ 2కె16 ను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా రంగోలి, మెహందీ పోటీలు, సంప్రదాయ వస్త్రధారణతో విద్యార్థిని, విద్యార్థులు, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది సందడి చేశారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ దూబే మాట్లాడుతూ అన్ని సంస్కృతులను సంప్రదాయాలను గౌరవించాలని అదే మన ఐక్యత అని చెప్పారు. ఈకార్యక్రమం లోఇంజనీరింగ్ కాలేజీ డైరెక్టర్ డా. లక్ష్మ ప్రసాద్ మాట్లాడుతూ ఇటువంటి అన్ని రకాలైన కార్యక్రమాలు జరగడానికి చైర్మన్ కె వి విష్ణురాజు ప్రోత్సాహం సహకారం విద్యార్థులకు ఎల్లప్పుడు ఉంటుందని తెలిపారు . విద్యార్థులకు సాంప్రదాయ, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియపరిచారు. ఈ సందర్భంగా విద్యార్థులు నూతన సాంప్రదాయ వస్త్రాలతో కూచిపూడి, భరతనాట్యం, సంప్రదాయపాటలకు నృత్యం చేశారు. విద్యార్థులు అధ్యాపకులు సంక్రాంతి వేడుకలు జరిపారు. సంక్రాంతి రంగవల్లులతో , చిన్న చిన్న గుడిసెలు వేసి పల్లెటూరి వాతావరణం కల్పించారు. డీజే సౌండ్ తో పాటలకు చిందులు వేశారు. ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ కళాశాల మేనేజర్ బాపిరాజు , సురేష్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పాల్గొన్నారు.

## మతోన్మాద భావజాల వ్యాప్తి సమాజానికి హానికరం

### ఎదుర్కోవడం కోసం సామాజిక,ఆర్థిక, సాంస్కృతిక రంగంలో కృషి పెరగాలి

### కేంద్ర బిజెపి ప్రభుత్వ ప్రజా కార్మిక విద్యార్థి యువజన మహిళా వ్యతిరేక విధానాలు

### బీవీ రాఘవులు, సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు




**భువనగిరి, జనవరి 10( ప్రభాత సూర్య ):** గ్రామాల్లో బిజెపి మతోన్మాద భావజాల వ్యాప్తి రోజు రోజుకు పెరుగుతున్నది దీనిని అణిచివేయడం కోసం గ్రామీణ స్థాయిలో సాంస్కృతిక రంగంలో మన కృషి పెరగాలని సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు అన్నారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ అధ్యక్షతన జరిగిన జిల్లా విస్తృత సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత మతోన్మాద భావజాల వ్యాప్తి అడ్డు అదుపు లేకుండా పెరుగుతుందని, కులం పేరుతో మతం పేరుతో మనుషుల మధ్య విషయాన్ని నింపి చీలికలు తీసుకొస్తుందని మూడోసారి అధికారులకు వచ్చిన తర్వాత మతోన్మాద భావాజాలం గ్రామీణ స్థాయిలో పెట్రేగిపోతుందని వారు గుర్తు చేశారు. అదేవిధంగా బడా కార్పోరేట్ శక్తులకు ఊడిగం చేసే విధంగా గతంలో రైతుల పొట్టగొట్టే నల్ల చట్టాలను తీసుకురావడం, అనేక పోరాటాలు చేసి సాధించుకున్న లేబర్ కోడ్ లను నాలుగు చట్టాలుగా సవరణ చేయడం, ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే విధంగా పేరు మార్చుతూ చట్టాన్ని పూర్తిగా వ్యవసాయ కూలీలకు దూరం చేయాలని చూస్తుందని అదేవిధంగా విత్తన చట్టాన్ని తీసుకురావడం, విద్యుత్ సవరణ బిల్లును తీసుకురావడం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయాలని ఆలోచనలు చేయడం అనేక రకాల ప్రజా వ్యతిరేక విధానాలను తీసుకురావాలనే కుట్ర బిజెపి చేస్తుందని బిజెపి విధానాలు రాష్ట్రాల హక్కులను కాలరాసే విధంగా ఉన్నాయని గ్రామీణ స్థాయిలో రాష్ట్రాల హక్కులను కేంద్రం గుప్పిట్లో పెట్టుకుని పరిపాలన సాగిస్తుందని వారు అన్నారు. ఈ సందర్భంగా బిజెపి చేస్తున్న మతోన్మాద రాజకీయాలను ఎండగడుతూ ఎప్పటికప్పుడు సాంస్కృతిక రంగంలో కృషి పెరిగి బిజెపి మతోన్మాద భావజాల వ్యాప్తికి అడ్డుకట్ట వేయాలని వారు పిలుపునిచ్చారు. వీరితోపాటు పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి మతోన్మాద భావజాలాన్ని పెంచుతూ మరొకవైపు కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలను తీసుకొస్తూ పరిపాలన సాగిస్తుందని రానున్న కాలంలో బిజెపి ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడవలసిన అవసరం ఎంతైనా ఉందని వారు అన్నారు. మాజీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ మతం పేరుతో కులం పేరుతో బిజెపి చేస్తున్న రాజకీయాలను సిపిఎం గ్రామీణ స్థాయిలో ఎప్పటికప్పుడు ఎండగట్టాలని సిపిఎం శ్రేణులకు పిలుపునిచ్చారు. సిపిఐఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ మాట్లాడుతూ బిజెపి ఆర్ఎస్ఎస్, సేవా , మహనీయుల జయంతులు, పండుగల ముసుగులో చాప కింద నీరుల గ్రామాల్లో పాకుతుంది. ప్రజల ఆలోచన మార్చి మతోన్మాద భావజాలాన్ని పెంచుతుంది. ఇది దేశానికి ప్రమాదకరంగా మారుతుంది అని మతోన్మాద భావజాలాన్ని తిప్పి కొట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది అని వారు అన్నారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, బూరుగు కృష్ణారెడ్డి, గుంటోజు శ్రీనివాసాచారి, జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, సిర్పంగి స్వామి, దయ్యాల నరసింహ, మాయ కృష్ణ, బొల్లు యాదగిరీ, ఎండి పాష, బొడ్డుపల్లి వెంకటేష్, గుండు వెంకటనర్సు, దోడ యాదిరెడ్డి, మద్దేపూరం రాజు, బోలగాని జయరాములు, అవ్వారు రామేశ్వరి , రాచకొండ రాములమ్మ ,ఎంఎ ఇక్బాల్, వనం ఉపేందర్, గడ్డం వెంకటేష్ , మల్లేపల్లి లలిత, బల్గూరి అంజయ్య, కోట రామచంద్రారెడ్డి, గోశిక కరుణాకర్ మండల కార్యదర్శులు ధూపటి వెంకటేష్, పల్లెర్ల అంజయ్య పోతరాజు జహంగీర్, వేముల బిక్షం, ర్యాకల శ్రీశైలం, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## శబరిమల అయ్యప్ప స్వామి శోభాయాత్ర కు తెలంగాణ వాసుల ఎంపిక

### ఏబిఏపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అలంగడ్ యోగం ట్రస్ట్ పోషకుడు

### డా.టివి పుల్లం రాజు



**ఖమ్మం( సూర్య ప్రతినిధి ):** కేరళ రాష్ట్ర లోని శబరిమల అయ్యప్ప స్వామివారి ఆభరణాల శోభాయాత్ర కు అలంగడ్ యోగం ట్రస్ట్ యోగం పెట్ట పురప్పడ్ శోభాయాత్ర ఈనెల పదకొండవ తేదీ ఆదివారం అలువాలోని మణప్పురం మహాదేవుని ఆలయం నుండి ప్రారంభమై ఎరుమేలి పెటతుల్లి కి నాందిగా ఆలంగాడ్ యోగం పెట్టా కెటాల్ మీదుగా ఎరుమలీ చేరుకుంటుందని అఖిల భారతీయ అయ్యప్పధర్మ ప్రచారసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ టి వి పుల్లంరాజు తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ నుండి 25 మంది సభ్యులను ఎంపిక చేసి ఆహ్వానం పంపినట్లు తెలిపారు. శబరిమల అయ్యప్ప స్వామి ఆలయానికి భక్తులు కానుకలను ఊరేగింపుగా తీసుకొని వెళ్ళు ఆచారాన్ని పెట్ట పురప్పుడ్ అంటారు. అయ్యప్ప తండ్రి శివునికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆలంగాడ్ యోగం ట్రస్ట్ అయ్యప్ప తల్లి అయిన విష్ణుమూర్తి ని మోహిని గా సూచిస్తూ అంబలపూజ యోగం తో పాటు పెట్ట తల్లల్ ఆచారాన్ని నిర్వహిస్తుందని తెలిపారు. అయ్యప్ప ఆలంగాడ్ మరియు అంబలపూజ నుండి యోధుల సహాయంతో రాక్షస రాజు అయిన ఉదయనన్ ను ఓడించిన యుద్ధాన్ని పెట్టపురప్పడ్ గుర్తు చేస్తుంది. ఈ కార్యక్రమం లో అలంగాడ్ యోగం సభ్యులు తెల్లని ధోతి ధరించి వీభూది చందనం పూసుకొని అయ్యప్ప చిహ్నం తో కూడిన గొలక ( శ్రీ ధర్మశాస్త యొక్క వెండి ప్రతిరూపం) నీలి రంగు జెండా ను తీసుకొని వెళతారు. ఈ ఊరేగింపు కు అంబలపూజ యోగం నాయకత్వం వహిస్తుంది. తరువాత ఆలంగాడ్ యోగం యుద్ధం లో జరిగిన సంఘటన క్రమాన్ని సూచిస్తుంది. అయ్యప్ప స్వామి పుట్టి పెరిగిన పందల రాజ్యం కుటుంబీకులు ద్వారా పెట్ట తుల్లల్ ఆచారాన్ని నిర్వహించడానికి అలంగాడ్ అంబలపూజ యోగాలు అధికారం పొందాయి. ఆలంగాడ్ యోగం యొక్క పెట్ట పురప్పుడు శబరిమల యాత్రలో ముఖ్యమైన భాగం. భక్తి మరియు యుద్ధ సాంప్రదాయాలాలను కలిగి యుద్ధం సూచిస్తూ అలంగాడ్ యోగం పేట పురప్పుడు శబరిమల యాత్రలో అంతర్ భాగం గా ఉంది. ఇది శబరిమల ప్రధాన ఆలయం తో ముడిపడి ఉన్న గొప్ప సంస్కృతి. ఇంతటి మహోత్కార్యంలో పాల్గొనే అవకాశం తెలంగాణ వాసులకు దక్కడం అదృష్టం అన్నారు.

## మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

### సర్పంచ్-ఉప్పల విజయలక్ష్మ లింగస్వామి జక్కిడి బాల్ రెడ్డి



**సంస్థాన్ నారాయణపురం, జనవరి 10( ప్రభాత సూర్య ):** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన లబ్ధిదారులు ఎడ్ల జంగయ్యకు 44,000 ల చెక్కు ను సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మ లింగస్వామి, జక్కిడి బాల్ రెడ్డి, చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అందే యాదయ్య, బోయిని శంకరయ్య, భూపని బలరాం, ఉప్పల కృష్ణ, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, ఎండి యూసఫ్ ఖాన్, రహీం షరీఫ్, మెంగ యాదయ్య, లోకనాథం, కదారి శంకరయ్య, పాశం ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ట్రంప్ ముందు సాష్టాంగ ప్రమాణం చేస్తూ మోకరిల్లిన మోడీ

- యాదాద్రి విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని ప్రైవేకేకరణ చేయొద్దు.
- ఉపాధి హామీ పథకాన్ని పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలి.
- అటవీ సంపద, ఖనిజ సంపద కోసమే మావోయిస్టులపై, ఆదివాసుల పై దాడులు.
- రాజకీయ, వాణిజ్య, ఆధిపత్య ప్రయోజనాల కోసమే వెనిజులా పై దాడి.
- సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు.






**భువనగిరి, జనవరి 10( ప్రభాత సూర్య):** కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం అమెరికా ప్రభుత్వం ట్రంప్ ముందు వంగి సాష్టాంగముగా ప్రమాణం చేస్తూ మోకరిల్లుతున్నారని సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు విమర్శించారు. శనివారం భువనగిరి సుందరయ్య భవన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలోని 140 కోట్ల జనాభాకు విశ్వగురు అని చెప్పుకునే మోడీ మౌనం పాటిస్తున్నాడన్నారు. భారతదేశానికి భంగం కలిగే విధంగా మోడీని మన దేశ నాయకత్వాన్ని అమెరికా అవమాన పరుస్తున్న నోరు విప్పడం లేదన్నారు. మోడీ ట్రంప్ కు ఫోన్ చేయకపోవడంతోనే భారత్ పై భారీగా వాణిజ్య జరిమానాలు ద్వైపాక్షక బిల్లు పడ్డాయని రిపబ్లిక్ సెనిటర్ లిండ్సే గ్రహం వెల్లడించిన విషయాన్ని ప్రస్తావించారు. మోడీ ట్రంప్ తో 8సార్లు మాట్లాడారని భారత దేశ ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టే విధంగా మన నాయకులు, విదేశీ మంత్రిత్వ శాఖ మాట్లాడుతుందన్నారు. ప్రపంచ టెర్రరిస్ట్ లాగా అమెరికా వెనిజులపై దాడి చేసి ఆ దేశపు అధ్యక్షలు మధురో, అతని భార్యను ఎత్తుకపోయి నిర్బంధించిన మోడీ మౌనం వీడడం లేదన్నారు. ప్రపంచ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ట్రంపు చర్యలను మోడీ ఖండించాలని డిమాండ్ చేశారు. వెనుజులపై అమెరికా టెర్రరిస్టుల మాదిరిగా వ్యవహరిస్తుంటే, భారతదేశం నాయకులు ఉభయలు చర్చించుకుని శాంతిగా ఉండాలని ప్రకటించడం సరైనది కాదన్నారు. నాకు సంతోషం కలిగించే విధంగా మోడీ వ్యవహరిస్తున్నాడని ట్రంప్ చులకనగా చూస్తున్నాడన్నారు. ఇది భారతదేశాన్ని చులకన చేయడమేనని పేర్కొన్నారు. అమెరికా చర్యలను అనేక ప్రపంచ దేశాలు తీవ్రంగా ఖండించాయన్నారు. చైనా, రష్యా తో పాటు బ్రెజిల్, స్పెయిన్, కొలంబియా, మెక్సికో,ఉరుగ్వే సహా అనేక దేశాలు అమెరికా చర్య పై మండిపడుతున్నారన్నారు. ఒక దేశ సర్వ భౌమాధికారాన్ని అమెరికా ఉల్లంఘిస్తుంటే మన దేశం స్పందన లేదన్నారు. వెనుజులతోపాటు ఇక గ్రీన్లాండ్ పై ట్రంప్ కన్నేశారన్నారు. యుతోన్మాదిగా మారారని తెలిపారు. భారత్ పై ట్రంప్ మాట్లాడడం పై కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన వైఖరి ప్రకటించి మన గౌరవాన్ని కాపాడేందుకు మోడీ కృషి చేయాలన్నారు. రెండు రాష్ట్రాల మధ్య ఉన్న సమస్యలను పరిష్కరించుకోవాలి. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ఉన్న వివాద సమస్యలను సామరస్యంగా ద్వారా పరిష్కరిస్తామని తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించడం నీ స్వాగతిస్తున్నామన్నారు. వివాదాస్పద సమస్యలను చర్చల ద్వారా, నిపుణుల ద్వారా పరిష్కరించుకోవాలన్నారు. రెండు రాష్ట్రాల్లో ప్రధాన ప్రతిపక్ష పార్టీలు గా ఉన్న బిఆర్ఎస్, వైఎస్ఆర్సిపి అధికార పార్టీపై అక్కసు తో కాకుండా రెండు తెలుగు ప్రజల మధ్య సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవడానికి చొరవ చూపెట్టాలన్నారు. రాష్ట్రాలు ఏర్పడి దశాబ్ద కాలం పూర్తయిన సమస్యలు పరిష్కారం కాకపోవడం బాధాకరమన్నారు. కాల పరమితి ప్రకటించుకుని రెండు రాష్ట్రాలు ముందుకు పోవాలన్నారు.

**యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ప్రైవేటీకరించొద్దు.**

యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ మూడవ దశ పూర్తి చేసుకుని ముందుకు పోతుందని ఈ ప్లాంట్లో వివిధ విభాగాలను ప్రైవేటు వారికి ధారా దత్తం చేయడానికి ప్రయత్నిస్తున్నారని దాన్ని వెంటనే విరమించుకోవాలని కోరారు. నిర్మాణంలో పాలుపంచుకున్న జెన్కో కు వీటిని నిర్వహణ చేసే సామర్థ్యం ఉందని వారికే కేటాయించాలని కోరారు. విద్యుత్ ఉత్పాది కేంద్రాలను చేజిక్కించుకుంటున్న అదాని ఆధీనంలోకి ఈ ప్రాజెక్టు వెళ్లకుండా జన్కో నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

**ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి బిజెపి కుట్ర.**

కేంద్ర ప్రభుత్వం 2025లో తీసుకొచ్చిన ఉపాధి హామీ చట్టం స్థానంలో విబి జి రాంజీ చట్టాన్ని తీసుకురావాలని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రము దేశంలో అట్టడుగు నుంచి రెండో స్థానంలో ఉపాధి హామీ చట్టాన్ని వినియోగించుకుంటుందని ఆవేదన వ్యక్తపరిచారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేంద్రం తీసుకొచ్చిన జి రాంజీ చట్టాన్ని వ్యతిరేకించడాన్ని ఆహ్వానిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఉపాధి హామీ చట్టాన్ని 28 రోజులు మాత్రమే వాడుకున్నారన్నారు. ఉపాధి హామీ పథకాన్ని పూర్తిస్థాయిలో రాష్ట్రంలో వినియోగించుకుంటూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టంపై రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమంచాలని కోరారు. కార్పొరేట్ లాభాల కోసం తక్కువ ధరకు కూలీలను దొరికే విధంగా పేదల బతుకులు బలి పెడుతుందని పేర్కొన్నారు.

**అటవీ , ఖనిజ సంపదను దోచుకోవడానికి మావోయిస్టులపై దాడులు.**

దేశంలో ఉన్న అటవీ సంపదను, అక్కడ ఉన్న ఖనిజ సంపదను తమ అనుంగ కార్పోరేట్ శక్తులైన అదానీ, అంబానీ, మిట్టల్ లాంటి సంస్థలకు కేటాయించి, దోచుకోవడానికి మావోయిస్టులపై అక్కడ ఉన్న ఆదివాసీలపై దాడులు చేస్తున్నారని విమర్శించారు. మావోయిస్టులతో సైదాంతిక విభేదాలు ఉండవచ్చు కానీ ప్రజాస్వామ్యబద్ధంగా ఎదుర్కోవాలన్నారు. మావోయిస్టులపై దాడులు ప్రజల కోసమో, గిరిజనుల కోసం కాదని అటవీ సంపద కోసమేనని పేర్కొన్నారు. మావోయిస్టులను బూటకపు ఎన్కౌంటర్లు చేయడం రాజ్యం చేసే పని కాదన్నారు. అది నిరంకుశం ప్రభుత్వాలు చేసే పని అన్నారు. మావోయిస్టు సిద్ధాంతాన్ని మేము కూడా అంగీకరించమని పేర్కొన్నారు. వారు మన దేశం వాళ్లని పేర్కొన్నారు. చట్టం ప్రకారం వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. వేలాది మంది సైన్యం వారిపై దాడులు చేస్తుందన్నారు. మరోవైపు హత్యలు, బూటకపు ఎన్కౌంటర్లు, కొనుగోలు ( ఆర్థిక సహాయ ఆశ చూపడం) కు పాల్పడుతుందన్నారు. జల వనరులను దోచుకోవడానికి కృషి చేస్తున్నారన్నారు. సీలేరు శబరి నీటి పంపు స్టోరేజీలు అదానికి ఇచ్చారన్నారు. దేశంలోని అటవీ చట్టాలను దెబ్బతీస్తూ మోడీ సర్కార్ నిర్ణయాలు తీసుకుంటుందన్నారు. దీనివల్ల అడవులకు నష్టమని, జీవవైవిధ్యం నశించే ప్రమాదం ఉన్నదని నిపుణులు పర్యావరణ వేతలు అభిప్రాయపడుతున్నారన్నారు. అడవి నుండి వేల సంవత్సరాలుగా నివాసముంటున్న ఆదివాసులను అక్కడి నుండి తరలించడానికి కుట్రలు పన్నుతున్నారన్నారన్నారు. తక్కువ వేతనంతో కూలీలను తీసుకురావడానికి కార్పోరేట్ శక్తులకు లాభం చేకూర్చడానికి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంటుందన్నారు. దీన్ని ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. దక్షణ అమెరికాను పెట్టుబడి దారుల దొడ్డి లాగా వ్యవహరిస్తుందన్నారు. లాటిన్ అమెరికాలో సోషలిస్టు ప్రభుత్వం ఉండడం అమెరికాకు నచ్చడం లేదన్నారు. అమెరికా చర్యలను ఖండిస్తూ ప్రపంచవ్యాప్తంగా ఏనాడు ఏ విషయంలో అమెరికాపై ఇంత వ్యతిరేకత రాలేదన్నారు. విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ సిపిఎం ఉద్యమాలు పోరాటాలతోటే ఎన్నికలలో ముందుకు పోతుందన్నారు. గతంలో వేసిన ఎత్తుగడలతోనే నష్టపోయామన్నారు. వామపక్షలు, అభ్యుదయ వాదుల మధ్య ఉన్న చిన్న చిన్న తేడాలను సవరించుకొని ముందుకు పోయి ప్రజలకు మరింత మేలు చేస్తామన్నారు. సరళీకరణ వల్ల పోతున్న ఓకే అభివృద్ధి జరుగుతుందని ప్రజలు ఆశపడ్డారని అది అంతగా అభివృద్ధి జరగదని గ్రహించారన్నారు. ఎన్నికల కమిషన్ ఓటర్ జాబితా తయారు చేసిన సందర్భంగా బిజెపికి ఉపయోగకరంగా ఎలక్ట్రోడ్ జాబితాను తయారుచేస్తున్నారు. బిజెపికి అనుకూలంగా లేని మహిళలు, మైనార్టీ ఓట్లు తగ్గించేందుకు పనిచేస్తుందన్నారు. మన దేశ పౌరసత్వాన్ని గుర్తించడం భారతదేశంలోకి వచ్చిన ఆక్రమణదా రులను గుర్తించడం, వారిని శిక్షంచడానికి విదేశీ వ్యవహారాలలో ఒక ప్రత్యేక శాఖ ఉందన్నారు. ఇది నిరంతర ప్రక్రియగా జరగాలని కోరారు. మన దేశంలో కాక నిరంతరం గా పనిచేయక పోవడంతో పాటు ఎన్నికల కమిషన్ ఎన్నికల జాబితాను ఎన్నికలకు ఒక నెల రోజుల ముందు చేయడం అనేక అనుమానాలకు తావిస్తుందన్నారు. ఆక్రమణదా రులపై నిరంతరం నిఘా పెట్టాలని కోరారు. ఎన్నికల కమిషన్ మాత్రం ఎన్నికల సందర్భంగా దుర్బుద్ధితో జాబితాలు తయారు చేస్తుందని విమర్శించారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం కేంద్ర కమిటీ మాజీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, సిపిఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణ మ్యూచువల్ ఎయిడెడ్ కో ఆపరేటివ్ త్రిఫ్ట్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్- ఎండి సోమనబోయిన శ్రీశైలం యాదవ్




**నల్గొండ- ప్రభాత సూర్య :** నల్గొండ పట్టణ కేంద్రంలో హైదరాబాద్ రోడ్డు మనోరమ హోటల్లో నిర్వహించిన వార్షిక జనరల్ బాడీ సమావేశంలో ముఖ్య అతిథిగా భూక్య వెంకన్న ప్రిన్సిపాల్ తెలంగాణ కోపరేటివ్ యూనియన్ లిమిటెడ్., వినయ్ కుమార్ నాబార్డ్ డిడిఎం ఉమ్మడి నల్లగొండ జిల్లా., శ్రీకృష్ణ మ్యూచువల్ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ ఎండి సోమనబోయిన శ్రీశైలం యాదవులు లతో కలిసి మాట్లాడారు., ఈ సందర్భంగా నల్గొండ జిల్లా కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేసినందుకు హర్షనీయమని తెలిపారు. మహిళలు, యువత, బెట్టింగ్ యాప్, లోన్ యాప్ లకు, ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తులను ఆశ్రయించి నష్టపోకుండా తెలంగాణ ప్రభుత్వంచే, మరియు ఆర్బిఐ నుండి శ్రీకృష్ణ మ్యూచువల్ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్. అనుమతి పొంది ఉంది. ఈ యొక్క సొసైటీలో పొదుపు ఎకౌంటు తీసుకొని ఈ యొక్క సొసైటీ ద్వారా రుణాలు తీసుకున్నట్లయితే రుణభారం ఉండదు జీవనోపాధి ఉంటుంది, ఆర్థికంగా ఎదగడానికి ఉపయోగపడుతుంది ఈ యొక్క సొసైటీలో సభ్యత్వం తీసుకొని పొదుపు రుణాలు పొందాలని ఫైనాన్షియల్ అప్రూవల్ లీగల్ గా ఉంటుందని, కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉంటుందని మన డబ్బును మన ఖాతాలో ఉంటుందని ఎన్నో ఇన్వెస్ట్మెంట్ చేసుకోవచ్చు అని తెలిపారు. లైసెన్స్, మ్యూచువల్ ఫండ్స్, ఏంజెల్ రన్ ట్రు, రికవరీ ఎఫ్ డి, డిజిటల్ బాండు, గోల్డ్ బాండ్ మొదలగు అయినవి అన్ని ఆన్లైన్లో చేసుకోవచ్చని శ్రీకృష్ణ మ్యూచువల్ పూర్తిగా నీతి, నిజాయితీ, నిబద్ధతకు మారుపేరని యువతి, యువకులు, గ్రామీణ పట్టణ ప్రజలు పొదుపు ఖాతాలు తీసుకొని ఆర్థికంగా ఎదగాలని లైసెన్సు లేని యాప్లకు ఆకర్షితులై అధిక రుణం భారం ద్వారా ప్రాణం మీదికి తెచ్చుకోకూడదని ఈ అవకాశము అందరూ అందిపుచ్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే హమీద్ పి నో పేమెంట్స్ బ్యాంక్, రఘురాం టీజీ,ఏపీ రాష్ట్ర మేనేజర్., జాఫర్ ఏంజిల్ మేనేజర్ ఖాతాదారులు, ఉద్యోగస్తులు, పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన అల్లపురం గ్రామ పంచాయతీ వార్డు సభ్యుడు భూతం లింగస్వామి యాదవ్



**చౌటుప్పల్, జనవరి 10(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం అల్లపురం గ్రామపంచాయతీకి ఇటీవల జరిగిన ఎన్నికల్లో వార్డు సభ్యుడిగా గెలుపొందిన భూతం లింగస్వామి యాదవ్ మర్యాదపూర్వకంగా మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ కి కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అల్లపురం గ్రామ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వారితో పాటు బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు బోయిని వెంకటేష్ యాదవ్ , రుద్రాల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలి

### నల్గొండ జిల్లా డిసిసి అధ్యక్షుడు పున్నం కైలాష్ నేత



**నల్గొండ ప్రభాత సూర్య :** నల్గొండ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నల్గొండ జిల్లా డిసిసి అధ్యక్షులు పున్నం కైలాష్ నేత మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజల ఉపాధి హక్కును కాలరాస్తూ గ్రామపంచాయతీలకు రాజ్యాంగబద్ధంగా లభించిన అధికారా లను నిర్వీర్యం చేసింది. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో తీసుకొచ్చిన వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గారు మరియు ఆ జీవిక మిషన్ చట్టం గ్రామీణ ప్రజల జీవితాలపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుందని, ఈ చట్టం ద్వారా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకొ చ్చిన ప్రమాదకరమైన విధాన మార్పులు పూర్తిగా తిరస్కరిస్తున్నాము. వి బి జి రామ్ జి చట్టం తీసుకొచ్చిన మార్పులు ఉపాధి హక్కు పథకం వలన గతంలో ప్రజలు సంవత్సరానికి 100 రోజుల పని హక్కు ఉండేది ఇప్పుడు వి బి జి రామ్ జి చట్టం వల్ల కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేసి బడ్జెట్ కేటాయిస్తేనే ప్రజలకు పని లభిస్తుంది. గతంలో ఏ గ్రామీణ ప్రాంతంలోనైనా పని కోరే వీలుండేది ఇప్పుడు వి బి జి రామ్ జి చట్టం కింద కేంద్రం ఎంపిక చేసిన పంచాయతీలో మాత్రమే పని చేయాల్సి ఉంటుంది. గతంలో ఏడాది పొరుగున ఉపాధి కల్పించేవారు ఇప్పుడు వ్యవసాయ సీజన్లో 60 రోజుల పనులపై నిషేధం విధించారు. దీనివల్ల కూలీలకు పని అవకాశాలు తగ్గి తక్కువ వేతనాలకు పని చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. గతంలో పనులు గ్రామస్తులుగా ఉండగా ఇప్పుడు కాంట్రాక్టర్ ఆధారిత ప్రాజెక్టులుగా మారబోతున్నాయి గతంలో గ్రామ అవసరాలకు ఉపయోగపడే పనులు నిర్మాణాలు ఉండేవి ఇప్పుడు పీఎం గతి శక్తి వంటి భారీ ప్రాజెక్టుల కింద పనులు మల్లింపబడతాయి. కేంద్రం ఒకవైపు తన వాటాను 40 శాతం తగ్గించుకుంటూ మరోవైపు 125 రోజుల కల్పిస్తామని చెప్పడం పెద్ద అబద్ధంతో మోసం చేస్తుంది, అంతేకాకుండా నిరుద్యోగం తీవ్రంగా పెరుగుతుంది కార్మికులపై నిర్బంధంతో కూలీల బలవంతపు వలసలు పెరుగుతా యి మహిళల ఉపాధి అవకాశాలు తగ్గుతాయి, దళిత ఆదివాసి కుటుంబాలు తీవ్రంగా నష్టపోతాయి గ్రామంలో నిర్మించే ఆస్తులపై ప్రజలకు కోల్పోతారు వి బి జి రామ్ జి చట్టంతో కలిగే చాలా దుష్ప పరిణామాలు కలుగుతాయని తెలిపారు. కార్యక్రమంలో పోలగాని వెంకట గౌడ్, ముత్యాల ఆంజనేయులు, బ్రహ్మదేవర రమేష్, మజీద్, సింగం శంకర్, శ్రీనివాస్, పగిళ్ల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## సీఎం సహాయనిధి పేదలకు ఓ గొప్పవరం

### నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్, జనవరి 10 (ప్రభాత సూర్య) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ పరిధిలోని మధుర నగర్ వాసులు సి. రాజ్య లక్ష్మ గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతు నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుటకు ఆర్థిక స్థోమత లేక కుటుంబ సభ్యులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి నిసంప్రదించగా వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా బాధితురాలికి శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 2,00,000/- ల సీఎం సహాయనిధి - ఎల్వోసీ ని మంజూరి చేయించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు పత్రాలను బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదిరెడ్డికి కొలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, ఆలేటి శ్రీనివాస్ రావు, ప్రశాంత్ రెడ్డి, కొలన్ విక్రమ్ రెడ్డి, నవీన్ కుమార్, రాజ్ సుర పాల్గొన్నారు.

## తుర్కపల్లి గవర్నమెంట్ హాస్పిటల్ నిర్లక్ష్యం నిర్వాకం

### ఓ గర్భిణీ మహిళకు తీవ్ర నిరాశ,నిట్టూర్పు ఎదురైంది

**తుర్కపల్లి, జనవరి 10( ప్రభాత సూర్య):** అర్ధరాత్రి పురిటినొప్పులతో తల్లడిల్లుతూ ప్రభుత్వ ఆస్పత్రి మెట్లెక్కిన ఓ గర్భిణీ మహిళకు తీవ్ర నిరాశ,నిట్టూర్పు ఎదురైంది. యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రంలో బండారి సద్గుణ అనే గర్భిణీకి శుక్రవారం అర్ధరాత్రి సమయంలో నొప్పులు ఎక్కువ అవడంతో వెంటనే స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ కి తీసుకెళ్లగా అక్కడ డోర్లు బంద్ చేసి,ఏ ఒక్క వైద్యులు అందుబాటులో లేరని ఏ ఒక్క సిబ్బంది పట్టించుకున్న పాపానపోలేదని ఆవేదన వ్యక్తంచేశారు.మండల కేంద్రంలో ఉన్న వారికే ఇలా ఉంటే మారుమూల గ్రామాల ప్రజలకు ఎలాంటి పరిస్థితి ఉందో అని ప్రజలు మండిపడుతున్నారు. జిల్లా కలెక్టర్, అధికారులు హాస్పిటల్ పై దృష్టి సారించి మండల ప్రజలకు అందుబాటులో24గంటల వైద్య సేవలు అందేలా చూడాలని, హాస్పిటల్ స్థితిగతులపై ఎంక్వైరీ చేసి,బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.




## నిరుపేద కుటుంబానికి భరోసాగా వెల్మకన్నె సర్పంచ్ రావుల స్వప్న రమేష్ బియ్యం పంపిణీ



**గట్టుపల్ ప్రభాత సూర్య. జనవరి 10:** గట్టుప్పల్ మండలం వెల్మకన్నె గ్రామంలో. నిరుపేద. కుటుంబానికి. చెందిన. వరికుప్పల. ఎల్లమ్మ. ఇటీవల. మరణించడంతో ,సర్పంచ్ రావుల స్వప్న రమేష్. దశదిన కర్మ మరియు అవసరాల నిమిత్తం తన సొంతంగా. 50 కిలోల బియ్యం మరణించిన వాళ్ల కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు వరికుప్పల మహేష్ టేకుమట్ల శ్రీరాములు. వరుకుప్పల చిన్న పాపయ్య వరుకుప్పల వెంకటేశం భీమనపల్లి. రాజు. వరుకుప్పల. మహేష్ శివ రాజశేఖర్ తదిపర్లు పాల్గొన్నారు

## మహిళా సంఘం ఆధ్వర్యంలో కోడి పిల్లలు పంపిణీ చేసిన వార్డ్ మెంబర్లు ఆనగంటికృష్ణ గోసు కొండ మల్లేష్

**మునుగోడు ప్రభాత సూర్య జనవరి10:** మునుగోడు మండలం పలివెల గ్రామంలో కోడి పిల్లల పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా వార్డ్ మెంబర్లు ఆనగంటి కృష్ణ గోసు కొండ మల్లేష్ మాట్లాడుతూ ప్రభుత్వం అందించే పథకాలు మంచిగా వినియోగించుకోవాలని చెప్పినారు మహిళలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో సిసి శంకర్ వివో ఏ గోసుకొండ సంతోష గుర్రం భాగ్యలక్ష్మ వివో అధ్యక్షురాలు వరికుప్పల పావని చొల్లేటి సుజనా గోసుకొండ లింగమ్మ .ముత్తమ్మ గోసుకొండ మారమ్మ లక్ష్మ ఆనగంటి పద్మ నరసింహ గోసుకొండ మారమ్మ వరికుప్పల పద్మ గోసుకొండ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు



# సంక్రాంతికి ఊరెళ్తున్నారా... తస్మాత్ జాగ్రత్త ..!

- ఇదే అదునుగా దొంగలు తమ చేతివాటాన్ని చూపిస్తారు
- చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపడతాం
- ఇంట్లో ఉన్న విలువైన వస్తువులను తమతో పాటే తీసుకెళ్లాలి
- జగద్గిరిగుట్ట సీఐ వెంకటేశం

**కుత్బుల్లాపూర్, జనవరి 10 (ప్రభాత సూర్య) :** సంక్రాంతి పండుగకు సెలవులు రావడంతో ఊరికి వెళ్తున్నారా... అయితే తస్మాత్ జాగ్రత్త ఇంట్లో ఎవరు లేని సమయంలో దొంగలు తమ చేతివాటాన్ని చూపిస్తారని ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొని ఊరికి వెళ్లాలని జగద్గిరిగుట్ట సీఐ వెంకటేశం ప్రజలకు పలు సూచనలు చేశారు. సంక్రాంతి పండుగ దృష్ట్యా చోరీల నియంత్రణకు సైబరాబాద్ పోలీసులు అన్ని చర్యలు చేపట్టామని, ప్రజలను కూడా అప్రమత్తం చేస్తున్నామని అన్నారు. రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీ ఏర్పాటు చేస్తున్నామన్నారు.

**సంక్రాంతికి ఊరెళ్లే వారికి జగద్గిరిగుట్ట సీఐ వెంకటేశం సూచనలు..**

సైబరాబాద్ కమిషనరేట్ లో పోలీసులు నిఘానేత్రం కింద ప్రజలు, కార్పొరేట్ కంపెనీల సీఎస్ఆర్ సహకారంతో ఇప్పటికే సీసీటీవీ లను ఇన్ స్టాల్ చేశారు. తద్వారా ఎన్నో సంచలనాత్మక నేరాలను చేదించామని, ప్రజలు కూడా తమ కాలనీలు, ఇళ్లు, పరిసరాలలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలని సూచించారు. ఊరు వెళుతున్నప్పుడు పక్కింటివారికి ఇంటి పరిసరాలను గమనించమని చెప్పాలి. విలువైన వస్తువులను స్కూటర్ డిక్కీల్లో, కారులలో పెట్టడం చేయరాదు. ద్విచక్రవాహనాలు, కారులను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి, రోడ్లపై నిలుపరాదు. బీరువా, లాకర్ తాళాలను ఇంట్లో ఉంచరాదు, తమతోపాటే తీసుకెళ్లాలి. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలి. గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక



గదిలో లైటు వేసి ఉంచాలి.ఎక్కువ రోజులు విహారయాత్రల్లో ఉంటే పేపర్, పాల వారిని రావద్దని చెప్పాలి. పని మనుషులు ఉంటే రోజూ వాకిలి ఊడ్చుమని చెప్పాలి. విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు. ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షమం. లేదా ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లాలి. బ్యాగుల్లో బంగారు నగలు డబ్బు పెట్టుకొని ప్రయాణం చేస్తున్నప్పుడు బ్యాగులు దగ్గరలో పెట్టుకోవాలి. ఇంటి డోర్‌కు సెంట్రల్ లాకింగ్ సిస్టంను ఏర్పాటు చేసుకోవడం సురక్షతం.హెూమ్ సెక్యూరిటీ సిస్టం ద్వారా ఇంటర్నెట్ అనుసంధానం ఉన్న మీ మొబైల్ నుంచే మీ ఇంటిని ఎక్కడి నుంచి అయినా లైవ్/ప్రత్యక్షంగా చూసుకునే వీలుంది. ఇంటికి సంబంధించిన నాణ్యమైన సిసిటివి లు (షాయోమీ వంటి కంపెనీలు తక్కువ ధరకే) ఆన్లైన్/ మార్కెట్ లో అందుబాటులో ఉన్నాయి. హెూమ్ సెక్యూరిటీ సర్వైలెన్స్ కు ఇవి ఎంతో ఉపయుక్తం. ఇంటి భద్రతాపరంగా ఇంటికి దృఢమైన, నాణ్యమైన తలుపులతో పాటు హై ఎండ్ గోద్రెజ్ హై సెక్యూరిటీ లాక్ సిస్టం ని వాడడం మంచిది. తాళం వేయడం కంటే గోద్రెజ్ డోర్ లాక్ చేయడం వల్ల ఇంట్లో మనుషులు ఉన్నారా? లేరా? అనేది తెలియదు. ఇళ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లేటప్పుడు చుట్టు పక్కల వారికి లేదా స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలి. కాలనీవాళ్లు కమిటీలు వేసుకొని వాచ్‌మెన్లను, సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకకోవాలి. దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలి. దీంతో వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊర్లెళ్లిన వారి ఇళ్లపై నిఘాను ఏర్పాటు చేస్తామని సీఐ వెంకటేశం తెలిపారు. కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్, జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ నెంబర్ 871266329, 8712663221, స్టేషన్ హౌస్ ఆఫీసర్ నెంబర్ 8172663230 లకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## సోమనాథ ఆలయ పునర్నిర్మాణానికి 75 ఏళ్లు

### ఫతేనగర్ శివాలయాల్లో ప్రత్యేక పూజలు

### బీజేపీ సీనియర్ నాయకులు కంచి మహేందర్



**బాలానగర్, జనవరి 10 (ప్రభాత సూర్య) :** సోమనాథ ఆలయం విధ్వంసం అనంతరం పునర్నిర్మాణం జరిగి 75 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా దేశవ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో సోమ నాథ ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్‌గా ఉన్న మన ప్రధాని నరేంద్ర మోదీ సూచన మేరకు ఫతేనగర్ ప్రాంతంలోని వివిధ శివాలయాలలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు మరియు ధార్మిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించ బడ్డాయి. ఈ కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శివునికి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సోమనాథ ఆలయ చరిత్ర, దాని పునర్నిర్మాణ ప్రాముఖ్యతపై ఆలయ నిర్వాహకులు భక్తులకు వివరించారు. దేశ సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవడంలో సోమనా థ ఆలయం ప్రతీకగా నిలిచిందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణాల్లో భజనలు, హెూమాలు నిర్వహించడంతో పాటు దేశ శ్రేయస్సు, ప్రజల శాంతి సౌభాగ్యాల కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో విజయవంతంగా ముగిశాయి.

## శివ సాయి రైస్ మిల్లుపై దుష్ప్రచారం తగదు

### నిర్వహకులు మురళీధర్, శ్రీకాంత్

**సూర్యాపేట / ప్రభాత సూర్య :** శివ సాయి రైస్ మిల్లుపై కావాలనే జరుగుతున్న తప్పుడు ప్రచారం అన్యాయమని, నిరాధార ఆరోపణలతో మిల్లుప్రతిష్ఠను దెబ్బతీయాలని ప్రయత్నించడం తగదని మిల్లు నిర్వహకులు మురళీధర్, శ్రీకాంత్ స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రైతుల నుంచి తమ రైస్ మిల్లు ఎటువంటి ధాన్యాన్ని కొనుగోలు చేయలేదని తెలిపారు. అలాంటి పరిస్థితిలో రైతులకు డబ్బులు చెల్లించలేదన్న ఆరోపణలకు ఏ మాత్రం వాస్తవాధారం లేదని అన్నారు. కావాలనే కొందరు వ్యక్తులు వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాల కోసం మిల్లుపై తప్పుడు ప్రచారం చేస్తూ అపోహలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. శుక్రవారం రైస్ మిల్లు వద్ద హంగామా సృష్టించిన వారు అసలు రైతులే కాదని, బయట నుంచి వచ్చిన వ్యక్తులేనని స్పష్టం చేశారు. తమ వ్యాపార ప్రతిష్ఠను దెబ్బతీయాలనే ఉద్దేశంతో ఈ విధమైన చర్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఈ విషయంలో న్యాయం జరగాలని కోరుతూ సూర్యాపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తప్పుడు ప్రచారం చేసి శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. వాస్తవాలను తెలుసుకోకుండా ఆరోపణలు చేయడం సరికాదని, ప్రజలు అపోహలకు లోనుకావద్దని వారు కోరారు







## సంక్రాంతి ముగ్గులు సాంప్రదాయానికి ప్రతికలు

### గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చౌటుప్పల్ మండల చైర్మన్ వెన్ రెడ్డి సంధ్య రాజు

**చౌటుప్పల్. జనవరి 10. ప్రభాత సూర్య :** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని ట్రినిటీ విద్యాసంస్థలలో చైర్మన్ కేవీబీ కృష్ణారావు, ప్రిన్సిపాల్ అండ్ డైరెక్టర్ డాక్టర్ ఉజ్జిని మంజుల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు రంగోలి పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చౌటుప్పల్ మండల చైర్మన్ వెన్ రెడ్డి సంధ్య రాజు పాల్గొని తన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..సంక్రాంతి ముగ్గులు తెలుగు వారి సాంప్రదాయానికి, పండుగ శోభకు ప్రతీకలు అని అన్నారు. భోగి నుండి కనుమ వరకు ఇళ్ల ముందు వేసే రంగురంగుల చుక్కల ముగ్గులు, గొబ్బెమ్మలు, పూల అలంకరణలు సిరిసంపదలను, ఆహ్లాదాన్ని సూచిస్తాయని తెలిపారు. రైతులకు కొత్త పంట వచ్చిన ఆనందాన్ని, కుటుంబ ఐక్యతను తెలుపుతాయని అన్నారు. ఇలా ఇంత చక్కటి కార్యక్రమాన్ని విద్యార్థులతో ముందస్తుగా నిర్వహించిన ట్రినిటీ విద్యాసంస్థల ప్రిన్సిపల్ ఉజ్జిని మంజుల, చైర్మన్ కేవిబి కృష్ణారావులను అభినందించారు. అనంతరం రంగోలిలో విజేతలుగా నిలిచిన విద్యార్థినిలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## పల్లె సంప్రదాయాలను గుర్తు చేస్తూ ఎస్ఎస్ఆర్‌లో సంక్రాంతి వేడుకలు

- పాఠశాలలో పండుగ వాతావరణం
- ఆకట్టుకున్న విద్యార్థుల రంగుల హరివిల్లులు
- తెలుగు సంస్కృతి ఉట్టిపడేలా

సంతోషాన్ని పంచుతూ పల్లె సంస్కృతిని ప్రతిబింబిస్తుంది

- ఉట్టిపడిన పల్లెటూరు జీవనవిధానం సరళి
- రుగ్వేదు హరిదాసు వేషధారణ
- ఆటపాటలతో గడిపిన విద్యార్థులు





**మునుగోడు, జనవరి 20( ప్రభాత సూర్య:** సంక్రాంతి వేడుకలు పల్లె వాతావరణాన్ని తలపించేలా మునుగోడు మండల కేంద్రంలోని ఎస్ ఎస్ ఆర్ హైస్కూల్ లో సందడిగా జరిగాయి..పాఠశాల ప్రిన్సిపాల్ మాధగోని బిక్షం గౌడ్ ,కరస్పాండెంట్ అనురాధ పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులతో కలిసి పూజలు నిర్వహించి వేడుకలు ప్రారంభించారు..రంగురంగుల హరివిల్లులు, గొబ్బెమ్మలు, బోగి మంటలు ,హరిదాసుల కీర్తనలు పూరి గుడిసెలు గంగిరెద్దుల ఆటలు, సంప్రదాయ కార్యక్రమాలతో పల్లె వాతావరణాన్ని విద్యార్థులు ఆవిష్కరించి తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు... కోలాటాలు బోగి మంటలు వేయడం సందడిగా జరిగాయి..చిన్నారులు గాలి పటాలు ఎగురవేస్తూ కోలాటాలు వేస్తూ ఆటపాటలతో గడిపారు..పల్లెటూరు ప్రజల జీవనవిధానం తెలుపుటకు హిందీ ఉపాధ్యాయులు జంగిలి నరసింహ ఆధ్వర్యములో జీవనవిధానంలో కొనసాగించే ప్రకృతి గుడిసెలు కళలను ప్రదర్శించి విద్యార్థులకు కళ్లకు అద్దినట్లు చేయించారు..సంక్రాంతి పండుగ ప్రాముఖ్యత సంప్రదాయాలను పాఠశాల ప్రిన్సిపాల్ మాధగోని బిక్షం గౌడ్ విద్యార్థులకు తెలిపి విద్యార్థులకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు..చిన్నారుడు బొల్లోజు రుగ్వేదు హరిదాసు వేషధారణ కీర్తనలు ఆకట్టుకున్నాయి..విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు రంగుల హరివిల్లులు వేస్తూ,సంప్రదాయ దుస్తులతో పాల్గొని సందడి చేశారు.పాఠశాలలో పండుగ వాతావరణం ఏర్పడింది..ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జంగిలి నరసింహ, కోటి, అశోక్ ,విద్యాసాగర్, నరసింహ ,మనోహర్, వెంకటేశ్వర్లు షమీం, రమ్య, స్రవంతి, లావణ్య ,రాజేశ్వరి ,స్వాతి, మౌనిక, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జహంగీర్ బాబా ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు



**నల్గొండ ప్రభాత సూర్య :** యూత్ కాంగ్రెస్ నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి 30 వార్డు కాంగ్రెస్ నాయకులు జహంగీర్ బాబా ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా హౌసింగ్ బోర్డ్ కాలనీ 30 వ వార్డులో సంక్రాంతి ముగ్గుల పోటీ నిర్వహించారు మొదటి బహుమతి పదివేల రూపాయలు రెండవ బహుమతి ఆరువేల రూపాయలు మూడవ బహుమతి ఐదు వేల రూపాయలు నాలుగవ బహుమతి నాలుగు రూపాయలు 5వ బహుమతి రెండు రూపాయలు బహుమతులు ప్రధానం చేశారు ముగ్గుల పోటీ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి చీర బహుమతిగా ఇచ్చారు జడ్జిలుగా సుధారాణి మరియు దేవిక పృథ్విరాజ్ న్యాయాన్ని నేతలుగా ఉన్నారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొప్పు ప్రవీణ్ కుమార్ గౌడ్ కోమటిరెడ్డి మధుకర్ రెడ్డి మహమ్మద్ సలీం సజ్జు నదీమ్ శంకర్ యాదవ్ అతిక్ పెరిక శ్రీనివాస్ కాలనీవాసులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

**మొదటి బహుమతి విజేత - టి.మంజుల (10000/-)**
**రెండోవ బహుమతి :-రాధిక (6000)**
**మూడోవ బహుమతి :-బొడ్డుపల్లి జ్యోతి (5000)**
**నల్గోవ బహుమతి :-సీత (4000)**
**ఐదోవ బహుమతి :-సరిత (2000)**

# మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి క్యారెక్టర్‌ను దెబ్బతీస్తూ వస్తున్న వార్తలు అవాస్తవం

## సోషల్ మీడియా కథనాలపై నిప్పులు చెరిగిన టీపీసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 10:** గత కొద్ది రోజులుగా మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పై వస్తున్న నిరాధార కథనాల ను తీవ్రంగా ఖండిస్తున్నాను ఎదుటి వ్యక్తి పై బురదజల్లే ఈ సంప్రదాయం మంచిది కాదు ఎవరైనా దురుద్దేశపూర్వకంగా ఇలాంటి వార్తలు రాయాలని ప్రోత్సహించినా అది మంచి పద్దతి కాదు.కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి కి వ్యతిరేఖంగా సోషల్ మీడియా లో రాయాలని ఒక వేళ ప్రేరేపిస్తే ఆ వ్యక్తులది అతి పెద్ద తప్పు అలా ప్రేరేపించినోడికి ప్రేరేపిస్తే వేసినొడికి బుద్ధి లేదు.తెలంగాణ రాజకీయాల్లో ఒక చరిష్మా ఉన్న నేత , ఒక పొలిటికల్ ఫిగర్ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఎన్ఎస్ యుఐ నుండి మొదలుకుని ఒక విద్యార్థి నేతగా, యువజన కాంగ్రెస్ నాయకుడిగా, మంత్రి గా అంచెలంచెలుగా కష్టపడి ఎదిగిన నేత కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి రాష్ట్ర రాజకీయాల్లో కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ది ఒక చరిత్ర ఎంతో కష్టపడి , వ్యయ ప్రయాసలకోర్చి అంచెలంచెలుగా ఎదిగిన నేత కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి



**ఒక ఆడ, మగ మాట్లాడితే పెదర్థాలు తీస్తారా చెత్తనా కొడుకులారా?**

ఇదొక ప్రజా సమస్యనా? రాష్ట్ర సమస్యనా? పనిగట్టుకుని బురద జల్లుతున్నారు సోషల్ మీడియా ఇలాంటి ఇలాంటి వార్తలు బదులు ప్రజల వద్దకు వెళ్లి ప్రజా సమస్యలను వెలికి తీయండి ఎవడ్రా మీకు చెప్పింది ఇలాంటి వార్తలు రాయమని చేతిలో కలం ఉందని ఏది పడితే అది రాస్తారా?

మీ అక్కతోనో, చెల్లి తోనో, అమ్మతోనో మాట్లాడితే ఇలానే రాస్తారా?ఇదెక్కడి సాంప్రదాయం కష్టపడి ఎదిగిన కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పై బురద జల్లుతార్రా ఫూల్స్ చెత్తనా కొడుకుల్లారా అంటూ నిప్పులు చెరిగిన జగ్గారెడ్డి లక్షలు, కోట్లు అప్పులు చేసి ప్రజలకు సర్వీస్ చేసి వస్తాం. మమ్మలనా మీరు బదనాం చేసేది? నాలుగు అక్షరం ముక్కలు వస్తాయని,చెత్త వార్తలు రాసి పర్సనాలిటీ డామేజ్ చేస్తారా?కోమటి రెడ్డి పై వార్తలు రాయాలని చెప్పిన వాడికి బయటకు వచ్చి చెప్పే దమ్ముందా?మీరు వార్తలు రాసినంత మాత్రాన కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి క్యారెక్టర్ డామేజ్ అయితథా? కోమటి రెడ్డి కోమటి రెడ్డే దట్సాల్ అంటూ నిప్పులు చెగిరిన జగ్గారెడ్డి.

# తెలంగాణ ఉద్యమ కారుల హామీలను వెంటనే అమలు చేయాలి





**ఉద్యమకారులు సంఘటితంగా పోరాడాలి**

**టిజెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం**

**టి యు జెఏసి రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల ప్రపుల్ రాం రెడ్డి**

**సూర్యాపేట/ప్రభాత సూర్య:** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధనలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమ కారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకు ఉద్యమకారులు సంఘటితంగా పోరాడాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం, తెలంగాణ ఉద్యమ కారుల జెఏసి రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల ప్రపుల్ రాంరెడ్డి , ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణ ఉద్యమ కారుల జెఏసి ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ కారుల సంక్షమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, జెఏసి జిల్లా ఇంచార్జ్ పిడమర్తి లింగయ్య అధ్యక్షతన రాష్ట్ర మహాసభ జరిగింది.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అమరుల త్యాగాల పునాదులపై తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిందని ఏ ఒక్కరి వలనో ఏర్పాటు కాలేదని తెలిపారు. తెలంగాణ ఉద్యమకాలకు సంక్షమ బోర్డు ను వెంటనే ఏర్పాటు చేయాలని,కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయుటకు ప్రభుత్వం కమిటీ వేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో 1200 మంది అమరులైతే 400 మందినే గత ప్రభుత్వం ఆదుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. సూర్యాపేట ప్రాంతం ఎంతో చైతన్యవంతమైందని పేర్కొన్నారు. ఉద్యమకారుల హామీలను అమలు చేయకపోతే అసెంబ్లీ ను ముట్టడించాలని హెచ్చరించారు.తెలంగాణ సాయుధ పోరాటం తరహాలో ఉద్యమించాలని తెలంగాణ ఉద్యమ సాధనలో పాల్గొన్న ఉద్యమకారులను జంగు సిపాయి ఉద్యమకారులుగా గుర్తించాలని, ఉద్యమకారులపై ఉన్న కేసులను వెంటనే ఎత్తివేయాలని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నిరంకుశ ఉపా చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని, తెలంగాణ ఉద్యమ చరిత్రను పాఠ్యాంశంను చేర్చాలని, మారోజు వీరన్న స్మృతి వనంను ఏర్పాటు చేయాలని, కేజీ నుంచి కేజీ వరకు ఉచిత విద్య, వైద్యం ను, ఖాయిలపడ్డ పరిశ్రమలను పునరుద్ధరించాలని మహాసభలో తీర్మానించారు. కార్యక్రంలో టి యు జెఏసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రన్న ప్రసాద్, రాష్ట్ర అధికార ప్రతినిధి కంచర్ల బద్రి, చారువాక, జర్నలిస్ట్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు మోహన్ బైరాగి, తెలంగాణ కళాకారుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు వేముల యాదగిరి, తెలంగాణ ఉద్యమ కారులు చెరుకు సుధాకర్, బహుజన గాయకురాలు విమలక్క, ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ తాడోజు వాణి,సిఇవో తాడోజు శ్రీకాంత్ రాజు, డాక్టర్ పృథ్వి రాజ్ యాదవ్, తెలంగాణ జన సమితి రాష్ట్ర నాయకులు కె, ధర్మార్జున్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోవర్ధన్, ఆరాధ్య పౌండేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి పొడుగు శ్రీధర్, ఉద్యమకారుల మహిళా వేదిక రాష్ట్ర కన్వీనర్ బాకారం లావణ్య, బీసీ జేఏసీ జిల్లా కన్వీనర్ భద్ర బోయిన సైదులు, ఉద్యమకారుల జెఏసి నాయకురాలు గోనె విజయ, కట్ట రాజన్న, యూసుఫ్ షరీఫ్, దయాకర్, ఎస్ కే సయ్యద్, గాయకులు దరువు అంజన్న,సురేష్ మహజన్,సుక్క రామనర్సయ్య, తదితరులు పాల్గొన్నారు

# ప్రజల మధ్యే నాయకుడు
# బత్తుల లక్ష్మరెడ్డి సేవలకు అపూర్వ స్పందన

**మిర్యాలగూడ / ప్రభాత సూర్య:** ప్రజల ప్రాణాల రక్షణే పరమావధిగా నిత్యం సేవా కార్యక్రమాలతో ప్రజల మధ్య ఉండే నాయకుడిగా స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మరెడ్డి మరోసారి ప్రజల మన్ననలు పొందారు. ఆయనపై ప్రజల నుంచి వెల్లువెత్తుతున్న అభిమానాన్ని చూసి "ఎందుకయ్యా మేమంటే ఇంత ప్రేమ?" అంటూ పట్టణంలో చర్చ జోరుగా సాగుతోంది. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆధ్వర్యంలో చేపట్టిన "నో హెల్మెట్ -- నో పెట్రోలు కార్యక్రమంలో భాగంగా శనివారం ఎన్ఎస్పీ క్యాంప్ గ్రౌండ్‌లో బిఎల్ఆర్ బ్రదర్స్ సహకారంతో 500 మంది ద్విచక్ర వాహనదారులకు ఉచిత హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ, డిఎస్పి రాజశేఖర్ రాజు హాజరయ్యారు. ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమం అనంతరం, హెల్మెట్లు ధరించిన ద్విచక్ర వాహనదారులతో కలిసి పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఈ సందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల



లక్ష్మరెడ్డి మాట్లాడుతూ, హెల్మెట్ ధరించడం ద్వారా మన ప్రాణాలతో పాటు మన కుటుంబ సభ్యుల భవిష్యత్తును కూడా కాపాడుకున్నవారమవుతాం. ఇది కేవలం నిబంధన మాత్రమే కాదౌ జీవితానికి భద్రత అని అన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, కాలుష్యం నుంచి కూడా హెల్మెట్ మనల్ని రక్షస్తుందని తెలిపారు. ఇకపై పెట్రోల్ బంకుల వద్ద హెల్మెట్ లేని వారికి పెట్రోల్ సరఫరా చేయకుండా కఠినంగా అమలు చేస్తామని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ స్పష్టం చేశారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా ప్రమాదాల నివారణే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మరెడ్డి, సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ, డిఎస్పి రాజశేఖర్ రాజు, సీఐలు పిఎన్‌డీ ప్రసాద్, నాగభూషణం రావు, సామానరసయ్య, ఎస్ఐలు లక్ష్మయ్య, రాంబాబు, శ్రీకాంత్ రెడ్డి, శేఖర్, కృష్ణయ్య, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, మిర్యాలగూడ నియోజకవర్గ పోలీస్ అధికారులు, సిబ్బంది, ద్విచక్ర వాహనదారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తను నాకు ఫ్రెండ్ మాత్రమే..



ఈ మధ్య ధనుష్, మృణాళ్ ఠాకూర్ ప్రేమలో ఉన్నారంటూ ఓ వార్త సోషల్ మీడియాలో బలంగా వినిపిస్తున్నది. అజయ్ దేవగన్ 'సన్నాఫ్ సర్దార్ 2' మూవీ స్క్రీనింగ్‌కు ధనుష్ హాజరయ్యారు. పైగా స్క్రీనింగ్ టైమ్‌లో మృణాళ్ చేయిపట్టుకొని మీడియా కంట పడ్డారు. దీనితోపాటు ధనుష్ 'తేరే ఇష్క్ మే' సినిమా పార్టీలో సైతం మృణాళ్ ప్రత్యక్షమవ్వడంతో ఈ సందేహాలు బలపడ్డాయి.ఇటీవలే ధనుష్ తన భార్య ఐశ్వర్యకు విడాకులివ్వడం, మృణాళ్‌తో చేరువగా కనిపించడంతో సోషల్ మీడియా వీరులంతా రెచ్చిపోతున్నారు. దాంతో మృణాళ్‌కు ఈ విషయంపై స్పందించక తప్పలేదు. ' ధనుష్ నాకు ఫ్రెండ్ మాత్రమే. 'సన్నాఫ్ సర్దార్ 2' స్క్రీనింగ్‌కి తనని నేను పిలవలేదు. అజయ్ దేవగన్ పిలిచారు. 'తేరే ఇష్క్ మే' పార్టీకి వెళ్లడానికి కారణం కృతి సనన్. తను నా ఫ్రెండ్. దయచేసి ఊహించి రాయొద్దు.' అంటూ సీరియస్‌గా చెప్పింది మృణాళ్‌ఠాకూర్.

# కెరీర్‌కు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్న అలియా భట్



వవతీతల్లి అయిన తర్వాత అలియా జీవితంలో కీలక మార్పుఇకపై ఒక్కో సినిమాను మాత్రమే చేస్తానన్న అలియాతన జీవితం చాలా సంతోషంగా ఉందన్న టాప్ హీరోయిన్‌బాలీవుడ్ స్టార్ హీరోయిన్ అలియా భట్ ఇప్పుడు తన కెరీర్‌లో మరో కొత్త దశను ఆస్వాదిస్తోంది. వరుసగా సినిమాలు చేస్తూ ఇండస్ట్రీలో టాప్‌లో కొనసాగుతున్న అలియా... తాజాగా తన పని తీరులో కీలక మార్పులు చేసుకుంటోంది. ఇప్పటివరకు ఒకేసారి రెండు మూడు సినిమాలు చేయడమే అలవాటుగా ఉన్న ఆమె, ఇకపై ఆ పద్ధతికి గుడ్‌బై చెప్పాలని నిర్ణయించుకున్నట్లు తెలిపింది.ఈ ఏడాది అలియా 'ఆల్ఫా', 'లవ్ అండ్ వార్' వంటి భారీ చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే సినిమాలతో బిజీగా ఉంటూనే, మరోవైపు తల్లిగా తన బాధ్యతలకు పూర్తి ప్రాధాన్యం ఇవ్వాలని ఆమె భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే వర్క్ లైఫ్ బ్యాలెన్స్‌పై అలియా స్పష్టమైన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో అలియా, మాతృత్వం తన జీవితాన్ని ఎలా మార్చిందో ఓపెన్‌గా మాట్లాడింది. "రాహా మా జీవితంలోకి వచ్చిన తర్వాత నా ప్రొఫెషనల్ లైఫ్ పూర్తిగా మారిపోయింది. బిడ్డను చూసుకోవాల్సిన బాధ్యత కారణంగా నా పనిలో సహజంగానే వేగం తగ్గింది. అయినా నేను చాలా సంతృప్తిగా, సంతోషంగా ఉన్నాను" అని అలియా చెప్పింది.ఇంతకుముందు లాగా ఒకేసారి రెండు మూడు సినిమాలకు సైన్ చేయడం ఇక సాధ్యం కాదని స్పష్టం చేసింది. "ఇప్పుడు ఒకే సినిమా చేస్తున్నాను. కానీ ఆ పాత్రకు వంద శాతం న్యాయం చేయాలని కోరుకుంటున్నాను. క్వాలిటీకి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నాను" అని అలియా వెల్లడించింది.తల్లి అయిన తర్వాత యాక్షన్ సన్నివేశాలు చేయడం పెద్ద సవాలేనని కూడా అలియా అంగీకరించింది. ప్రస్తుతం తాను నటిస్తున్న 'ఆల్ఫా' సినిమాలో భారీ యాక్షన్ సీక్వెన్స్‌లో పాల్గొంటున్నట్లు చెప్పింది. "బిడ్డ పుట్టిన తర్వాత ఇలాంటి యాక్షన్ సీన్స్ చేయడం నాకు కొత్త అనుభూతిని ఇచ్చింది. నా శరీరం ఎంత శక్తివంతంగా ఉందో నాకు నేనే తెలుసుకున్నాను. నా శరీరంపై గౌరవం మరింత పెరిగింది" అని చెప్పుకొచ్చింది.మొత్తానికి అలియా భట్ ఇప్పుడు కెరీర్, కుటుంబం రెండింటికీ సమాన ప్రాధాన్యం ఇస్తూ ముందుకెళుతోంది. తల్లిగా మారిన తర్వాత కూడా తనలోని నటిని మరింత బలంగా తీర్చిదిద్దుకుంటూ, సినిమాల్లో కొత్త ఛాలెంజ్‌లకు సిద్ధమవుతున్న అలియా నిర్ణయం అభిమానుల్లో ప్రశంసలు అందుకుంటోంది.

# మనం చీరలు కడతాం... లండన్‌లో షార్ట్స్ వేస్తారు
## దుస్తులపై నటి రోహిణి



పిల్లలు తప్పుదారి పట్టకుండా మంచి మార్గంలో నడిపించాలని తల్లిదండ్రులకు సూచనడ్రగ్స్, ఇతర చెడు అలవాట్లకు బానిసలు కాకుండా చూసుకోవాలన్న రోహిణిమన అలవాట్లను మన పిల్లలకు మనమే చెప్పాలన్న రోహిణిమన దేశంలో చీరలు కట్టుకోవడం, లండన్‌లో షార్ట్స్, స్కర్ట్స్ వేసుకోవడం ఆయా ప్రాంతాల అలవాట్లని ప్రముఖ సినీ నటి రోహిణి అన్నారు. ఓ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, పిల్లలు తప్పుదారి పట్టకుండా మంచి మార్గంలో నడిపించాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులపై ఉందని చెప్పారు. పిల్లలు డ్రగ్స్, ఇతర చెడు అలవాట్లకు బానిసలు కాకుండా చూసుకోవాలని హితవు పలికారు.

ప్రస్తుతం సమాజంలో యువత డ్రగ్స్ బారిన పడుతున్నారని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. వాటి నియంత్రణకు పోలీసులు, అధికారులు క ృషి చేస్తున్నప్పటికీ, ప్రజలు కూడా తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని అన్నారు. పిల్లలను మంచి దారిలో నడిపించాలని సూచించారు. స్నేహితుల కోసం లేదా ఇతర కారణాల వల్ల చెడు అలవాట్లు చేసుకోవద్దని తల్లిదండ్రులు పిల్లలకు చెప్పాలన్నారు. పిల్లల్లో మార్పులు కనిపిస్తే, వారితో మాట్లాడి అన్ని విషయాలు వివరించాలని సూచించారు.

ఇక్కడ చీరలు కట్టుకోవడం మన అలవాటు అని, విదేశాల్లో స్కర్ట్స్ వేసుకుంటారని, ఎవరి అలవాట్లు వారికి ఉంటాయని రోహిణి తెలిపారు. మన అలవాట్లను మనం పిల్లలకు నేర్పించాలని, ఇదే విషయాన్ని తన కుమారుడికి చెబుతుంటానని ఆమె వెల్లడించారు. చెడు అలవాట్ల వల్ల కలిగే నష్టాలను పిల్లలకు తెలియజేయాలని సూచించారు. క్లిష్ట సమయంలో మనం ఇచ్చే సలహాలు వారికి ఉపయోగపడతాయని అన్నారు.పిల్లలు విన్నా వినకపోయినా, మనం చెప్పాల్సింది చెప్పాలని సూచించారు. రాబోయే తరాలు బాగుంటేనే భవిష్యత్తు బాగుంటుందని ఆమె అభిప్రాయపడ్డారు. తల్లిదండ్రులు కూతుళ్లకు, కుమారులకు ఏం చేయాలో, ఏం చేయకూడదో చెప్పాలన్నారు. అలాగే, కుటుంబంలో అందరూ కలిసి పనిచేయాలని తల్లి కూతురికి, కొడుకుకు చెప్పాలని సూచించారు. ప్రతి మహిళ చదువుకోవడం ముఖ్యమని, సమాజాన్ని సరిదిద్దే శక్తి స్త్రీకి మాత్రమే ఉందని ఆమె అన్నారు.మహిళలు పుట్టుకతోనే శ్రామికులని రోహిణి వ్యాఖ్యానించారు. వంట ఎవరైనా చేయగలరని, కాబట్టి అబ్బాయిలకు కూడా అన్ని పనులు నేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. అందరూ చదువుకోవాలని, సమానత్వంతో కూడిన సమాజం రావాలని ఆమె ఆకాంక్షించారు.

# అమితాబ్ బచ్చన్ భార్య కాబట్టే ప్రజలు భరిస్తున్నారు: కంగనా రనౌత్



బాలీవుడ్‌లో ఫైర్‌బ్రాండ్‌గా పేరున్న నటి, బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ మరోసారి వార్తల్లో నిలిచారు. ఈసారి ఆమె సీనియర్ నటి, సమాజ్ వాదీ పార్టీ ఎంపీ జయా బచ్చన్ ప్రవర్తనను టార్గెట్ చేస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. ఓ కార్యక్రమంలో ఒక వ్యక్తి పట్ల జయా బచ్చన్ ప్రవర్తించిన తీరుపై ఆమె తీవ్రంగా స్పందించారు.ఇటీవల ఓ కార్యక్రమానికి హాజరైన జయా బచ్చన్... తనతో సెల్ఫీ తీసుకుంటున్న వ్యక్తిని పక్కకు నెట్టేస్తున్నట్లుగా ఉన్న ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. గతంలో కూడా మీడియా ప్రతినిధులపై, ఫొటోగ్రాఫర్లపై జయా బచ్చన్ పలుమార్లు ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. అయితే, తాజా వీడియోతో ఆమె ప్రవర్తన మరోసారి చర్చనీయాంశమైంది.ఈ వీడియోను తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో షేర్ చేసిన కంగన... జయపై విమర్శలు గుప్పించారు. జయ స్టార్ యాక్టర్ అమితాబ్ బచ్చన్ భార్య కాబట్టి ఆమెను కోపతాపాలను ప్రజలు భరిస్తున్నారని అన్నారు. కంగనా పోస్ట్‌తో ఈ వివాదం మరింత పెద్దదైంది. జయా బచ్చన్ ప్రవర్తనను కొందరు నెటిజన్లు తప్పుబడుతుండగా, ఆమె వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించడం సరికాదని మరికొందరు మద్దతుగా నిలుస్తున్నారు. మొత్తానికి, కంగనా రనౌత్ చేసిన వ్యాఖ్యలతో బాలీవుడ్‌లో ఈ అంశం మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. ఆమె అత్యంత విశేషాధికారాలు కలిగిన మహిళ అని ఎద్దేవా చేశారు. జయ ప్రవర్తించిన తీరు అవమానకరం, సిగ్గుచేటని అన్నారు.

# ఆ బాధ నాకు జీవితాంతం ఉంటుంది: ఆమని



అలనాటి స్టార్ హీరోయిన్ ఆమని పేరు చెప్పగానే 90ల నాటి హిట్ సినిమాలు వెంటనే గుర్తుకొస్తాయి. 1992లో విడుదలైన 'జంబలకిడిపంబ' సినిమాతో టాలీవుడ్‌లో అడుగుపెట్టిన ఆమని, తొలి చిత్రంతోనే సెన్సేషన్ క్రియేట్ చేశారు. ఆ తర్వాత 'మిస్టర్ పెళ్లాం', 'శుభలగ్నం', 'మావిచిగురు', 'శుభ సంకల్పం' వంటి విభిన్నమైన కథలతో వచ్చిన సినిమాల్లో నటిస్తూ ప్రేక్షకుల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. ముఖ్యంగా 'మిస్టర్ పెళ్లాం' సినిమాలో ఆమె పోషించిన పాత్రకు గానూ ప్రతిషా'త్మక నంది అవార్డు దక్కడం ఆమె కెరీర్‌లో ఒక మైలురాయిగా నిలిచింది. అప్పట్లో స్టార్ హీరోలందరి సరసన నటించిన ఆమని, ప్రస్తుతం క్యారెక్టర్ ఆర్టిస్టుగా, టీవీ సీరియల్స్‌లో కూడా నటిస్తూ తన నటనతో మెప్పిస్తున్నారు.ఇదిలా ఉంటే, తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమని తన మనసులోని ఓ తీరని కోరికను బయటపెట్టారు. ఆమె మాట్లాడుతూ... "'శుభలగ్నం', 'మిస్టర్ పెళ్లాం'లాంటి సినిమాల్లో మంచి పాత్రలు చేయగలిగినందుకు గర్వంగా ఉంది. కానీ నా కెరీర్‌లో ఒక బాధ మాత్రం ఎప్పటికీ మిగిలిపోయింది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.